నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం 1, ఆగస్టు 2024




## విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి
### ఇద్దరికీ గాయాలు


మృతి చెందిన భూక్య శ్రీను


గాయాలైన తేజావత్ మోతిలాల్

**టేకులపల్లి, సూర్య( మేజర్ న్యూస్) :** టేకుల పల్లి మండలంలోని బిల్లుడు తండా గ్రామంలో విద్యుత్ షాక్ తో ఒకరి మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలైన సంఘటన బుధవారం జరిగింది. టేకులపల్లి ఎస్.ఐ. పోగుల .సురేష్ కథనం ప్రకారం.బిల్లుడు తండా గ్రామం లో గ్రామస్తులు చెప్పినదాని ప్రకారం. సాయంత్రం 6 గం. ల సమయం లో అజ్మీరా వీరన్న అనే అతను కరెంటు వైర్లను కదిలించడం వలన ,వైర్ తెగి తేజవత్ మోతిలాల్ , భూక్య బాలు కుమారుడు బాబు, భూక్యా శ్రీను అనే వారి మీద పడినట్లు తెలిపారు. భూక్యా శ్రీను(35) అక్కడికక్కడే మృతి చెందినట్లు, గాయాలైన తేజావత్ మోతిలాల్, భూక్య బాలు కుమారుడు బాబును చికిత్స నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు . మృతి చెందిన భూక్య శ్రీనుకు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉందని ఎస్.ఐ. పోగుల. సురేష్ తెలిపారు.

## ఖమ్మం నుండి సూర్యాపేట వెళ్లే
# వాహనదారులకు తీరనున్న కష్టాలు



**సూర్య ప్రతినిధి ఖమ్మం :** సూర్యాపేట హైవే పై ఎంట్రీ వద్ద ఫ్లై ఓవర్ కు మంత్రి తుమ్మల ప్రతిపాదనలు సూర్యాపేట హైవే పే ఎంట్రీ వద్ద ఫ్లై ఓవర్ మంజూరి కోసం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి నేషనల్ హైవే అథారిటీ అధికారులకు ఫ్లై ఓవర్ లేకపోవటం వల్ల జరిగే అనేక రోడ్డు ప్రమాదాలను వివరిస్తూ దానిని బ్లాక్ స్పాట్ గా గుర్తించి, ఫ్లై ఓవర్ మంజూరు చేయుటకు లేఖ రాయగా, మంజూరి చేసిన నేషనల్ హైవే అథారిటీ. మంజూరి అయిన ఫ్లై ఓవర్ పనులను వెంటనే ప్రారంభించాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను కోరిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. సూర్యాపేట నుండి దేవరపల్లి నేషనల్ హైవేలో భాగంగా నిర్మాణం చేసిన రహదారి ఎంతో సౌకర్యంగా ఉన్నప్పటికీ ఖమ్మం నుంచి సూర్యాపేట వచ్చే వాహనాలు విజయవాడ నుండి హైదరాబాద్ హైవే పై ఎంట్రీ వద్ద సూర్యాపేట వైపు వెళ్ళి ముందుకు వెళ్ళాక యూ టర్న్ తీసుకుని హైదరాబాద్ వైపు రావల్సిన పరిస్థితి ఉందని, యూ టర్న్ కష్టాలు లేకుండా ఫ్లై ఓవర్ నిర్మాణం చేస్తే వాహనదారులు సులువుగా ప్రయాణం చేసే సౌకర్యం ఉంటుందనీ మంత్రి తుమ్మల గారు చొరవ తీసుకొని కేంద్రమంత్రి గడ్కరి గారితో ఫ్లై ఓవర్ నిర్మాణంపై చర్చించి సత్వరమే పనులు చేపట్టాలని కోరారు. ప్రయాణంలో సౌకర్యంతో పాటు ఎలాంటి యాక్సిడెంట్ లు జరగకుండా ఉండటం కోసం ఫ్లై ఓవర్ ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా దీనిని బ్లాక్ఫ్ స్పాట్ గా గుర్తించి ఫ్లైఓవర్ నిర్మించడం వలన అనేక ప్రమాదాలు నివారించగలుగుతామని, ఈ ఫ్లై ఓవర్ నిర్మాణ మంజూరికి సహకరించిన నేషనల్ హైవే అథారిటీ అధికారులకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.




### పెద్దవాగు ముంపు బాధితులకు సిపిఐ ఆధ్వర్యంలో
## బట్టలు, నిత్యావసరాల పంపిణి



- నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
- ప్రాజెక్ట్ మారమ్మతులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి
- సీపీఐ భద్రాద్రి, ఏలూరు జిల్లాల కార్యదర్శులు ఎస్ కే సాబీర్ పాషా, కృష్ణ చైతన్య

**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) :** అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి పెద్దవాగు ప్రాజెక్టు వరద ముంపుకు గురైన బాధితులకు సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సుమారు రూ.2 లక్షలు విలువైన బట్టలు, బియ్యం, నిత్యావసర సరుకులును బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏలూరు జిల్లా సిపిఐ కార్యదర్శి కృష్ణ చైతన్య. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌డి సలీమ్ ఆధ్వర్యంలో అందించారు.

2వ పేజీలో...

## రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలి
### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో ధరణి, ప్రజావాణి, ధృవీకరణలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల స్థాయిలో రెవిన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, ప్రజల సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

2వ పేజీలో...



## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత :పోలీస్ కమిషనర్

ఖమ్మం,సూర్య బ్యూరో : పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ కమిషనరేట్ లో గల పోలీస్ హెడ్ క్వార్టర్స్ పోలీస్ సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి నిర్మించిన వసతి గదులను పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.

2వ పేజీలో...



## ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందించాలి
### : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, (సూర్య బ్యూరో): ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తున్నట్లు, సద్వినియోగం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

2వ పేజీలో...

## రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







మొదటి పేజీ తరువాయి

మండలంలోని డిటి, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ అన్ని క్యాటగిరిలకు చట్టాలపై అవగాహన కలిగేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రెవిన్యూ అధికారులకు సబ్జెక్ట్ పై పూర్తి నాలెడ్జ్ ఉండాలన్నారు. తహసీల్దార్ కార్యాలయం స్పందించలేదు అనే మాట రావద్దన్నారు. ధరణి దరఖాస్తులు సమర్పించేటప్పుడు మాడ్యూల్ ప్రకారం సంబంధిత అన్ని డాక్యుమెంట్లు జతచేయాలన్నారు. డాక్యుమెంట్ల పరిశీలన పక్కాగా చేయాలన్నారు. ప్రతి దరఖాస్తు సమర్పించిన నెలలోనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి మండల తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో ధరణి సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని, దరఖాస్తు పెట్టే ముందు దరఖాస్తుదారునికి పూర్తి అవగాహన కలిగేలా గైడ్ చేయాలని అన్నారు. ప్రతి సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టాలని, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ప్రజావాణిలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సోమవారం సాయంత్రం శాఖల వారిగా దరఖాస్తుల పరిష్కారం పై నివేదిక సమర్పించాలని అన్నారు. ప్రతి శుక్రవారం శాఖాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, స్వీకరించిన అర్జీలపై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగొద్దని కలెక్టర్ అన్నారు. ఎస్టీ, ఎస్సి, మానవ హక్కుల, గ్రీన్ ట్రిబ్యునల్ తదితర కమీషన్లకు నివేదికలు సమయంలోగా సమర్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసీల్దార్లు జారీచేసే కుల, ఆదాయ, నివాస తదితర ధృవీకరణల దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా జారీ అయ్యేలా చూడాలన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల పరిశీలన పెండింగులు లేకుండా వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఫెన్సింగ్, ప్రభుత్వ భూమి అని నామసూచికల ఏర్పాట్లు చేయాలన్నారు. చెరువుల భూముల విషయమై ఇరిగేషన్, రెవిన్యూ, గూగుల్ మ్యాపులు సరిచూసుకొని భూముల ఆక్రమణలు కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, ఆర్ఐ లు, సీనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు, పోటీల నిర్వహణ పై కసరత్తు

### తుంబూరు దయాకర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం

### ఆగస్టు 20లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని తీర్మానం



**ఖమ్మం, సూర్య బ్యూరో** : కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు, పోటీల నిర్వహణపై ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశము బుధవారం నిర్వహించింది. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు ఆగస్టు నెల 20వ తేదీ లోపు నిర్వహించాలని తీర్మానించారు. అదేవిధంగా త్వరలోనే మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయి కబడ్డీ పోటీల నిర్వహించాలని అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే నిర్వహణ ఏర్పాట్ల పై దృష్టి సారించాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలు కూడా ఖమ్మం వేదికగా నిర్వహించాలని తీర్మానించారు. అసోసియేషన్ బలోపేతం అవ్వడం ద్వారా కబడ్డీ క్రీడను మరింత వెలుగులోకి తీసుకుని రావొచ్చని సభ్యులు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల కృష్ణ ఫర్ బాబు, సామినేని హరిప్రసాద్ , మోతారపు సుధాకర్ , పిచ్చయ్య , మేకల మల్లిబాబు, నాగార్జున రెడ్డి , అయితం రాజు డాక్టర్ సుధాకర్ , ప్రసాద్ రావు, వెల్లంకి స్వామి, మోదుగు మోహన్ రావు, సిహెచ్. సుధాకర్ , వి. సత్యనారాయణ , కె. లాలయ్య మల్లేష్ , చిలకా రాములు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవాగు ముంపు బాధితులకు సిపిఐ ఆధ్వర్యంలో బట్టలు, నిత్యావసరాల పంపిణి





మొదటి పేజీ తరువాయి

ఈ సందర్బంగా ఎస్కె సాబీర్ పాషా మాట్లాడుతూ గత పాలకుల అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా పెద్ద వాగు ప్రాజెక్టుకు గండిపడిందని, ఈ ప్రాజెక్ట్ ను నమ్ముకున్న రైతులకు తీవ్రంగా నష్టం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నష్టం పోయిన రైతులకు పరిహారంగా ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని, ఉసుక మెటలను ప్రభుత్వం ఖర్చులతో తొలగించి రైతులకు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కట్ట పుననిర్మాణం కోసం నిధులు కేటాయించి తక్షణం పనులు ప్రారంభం చేసి రెండు రాష్టాల రైతులను ఆదుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు రామకృష్ణ, రవి, దారయ్య,సాయి బాబు, ముక్కంటి, చిన్నయ్య, అర్జున్, పుట్ట సత్యం,రెడ్డి, సత్యవతి, బేగం, పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత :పోలీస్ కమిషనర్





మొదటి పేజీ తరువాయి

విధినిర్వహణలో భాగంగా జిల్లా హెడ్ క్వార్టర్స్ కు వచ్చే సమయంలో సిబ్బంది తమకు విశ్రాంతి గదులు లేక ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టి తీసుకవచ్చిన నేపథ్యంలో విశ్రాంతి గదులను నిర్మించడం జరిగిందని తెలిపారు. 24/7 విధులు నిర్వహించే సిబ్బందికి విశ్రాంతి ఎంతో అవసరం అని దానికి అనుగుణంగా బెడ్స్ తో కూడిన విశ్రాంతి గదులు నిర్మించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో పోలీస్ సిబ్బందికి అవసరమైనా మౌలిక సదుపాయాలు, సౌకర్యాల కల్పనకు మరిన్ని చర్యలు తిసుకోవడం జరుగుతుందన్నారు. విధినిర్వహణలో మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా ఇటీవల పోలీస్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్, హెూంగార్డు కార్యాలయం, క్లూస్ టీమ్ కార్యాలయం సందర్శించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) విజయబాబు, ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, అప్పలనాయుడు, సురేష్, నాగేశ్వరరావు, సాంబశివరావు, నాగులుమీరా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందించాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







బుధవారం కలెక్టర్, స్థానిక రోటరీ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసి, బుధవారం పాఠశాల భోజనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతున్నట్లు తెలిపారు. విద్యార్థులతో మమేకమై విద్యా ప్రమాణాలు పరిశీలించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు ఇచ్చారా, పాఠ్య పుస్తకాలు అందించారా, పాఠ్యాంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న భోజనం నాణ్యత వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో త్రాగునీరు, టాయిలెట్లు, కనీస వసతులు పరిశీలించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి చదవడంతో పాటు, క్రీడలు, వ్యాయామం అవసరమని గుర్తించిన కలెక్టర్, పిల్లలకు పాఠశాలలో సరైన గ్రౌండ్ లేదని గ్రహించారు. పాఠశాల ప్రక్కనే వీధి వ్యాపారుల ప్రాంగణం ఉపయోగంలో లేక ఖాళీగా ఉండడంతో, పాఠశాల విద్యార్థులకు అట్టి వీధి వ్యాపారుల ప్రాంగణంలో క్రీడా సదుపాయ కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని పరిశీలించి, రోటరీ నగర్ పాఠశాల విద్యార్థులకు క్రీడల కోసం ఏర్పాట్లకు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, పాఠశాల హెచ్ఎం పి. పద్మ, ఉపాధ్యాయులు డివి. నాగేంద్ర బాబు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలపై గళం విప్పిన సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి



**పెనుబల్లి/ సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్... :** సత్తుపల్లి అభివృద్ధి సమస్యలపై అసెంబ్లీలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ప్రస్తావించారు. అసెంబ్లీలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి గారు మాట్లాడుతూ... రైతు చనిపోయాక రైతు భరోసా గత ప్రభుత్వం ఇచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కష్టాలలో ఉన్న సమయంలో రుణమాఫీ చేసిందని అన్నారు. నియోజకవర్గంలో ఒక కూల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాల విజ్ఞప్తి చేశారు. సేంద్రియ ఎరువుల పెంపకాన్ని ప్రోత్సాహం కలిగించి రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని కోరారు. పుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని పామ్ ఆయిల్ సాగు, గిట్టుబాటు ధరలను పెంచాలని అన్నారు. అలాగే నియోజకవర్గం సింగరేణి ప్రభావితం కిష్టారం గ్రామంలో ఎస్సీ,బీసీ కాలనీ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని వర్షం, బాంబుల వలన ఇళ్ళు కూడా కూలిపోయాయని వాళ్ళకి కొత్త ఇళ్ళు గానీ, వేరే ప్రాంతంలో పునరావాసం కల్పిచాలని కోరారు. అలాగే వెంగళరావునగర్, ఎన్టీఆర్ కాలనీ లోని ప్రజలు కూడా ప్రభావితం అవుతున్నారని సింగరేణికి సభాపతి ద్వారా ప్రభుత్వానికి తెలియచేసారు.

# భర్త మరణం జీర్ణించుకోలేక భార్య మృతి

## జక్కంపూడి ప్రేమలత పార్థివ దేహాన్నికి నివాళులు అర్పించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** భర్త మరణం జీర్ణించుకోలేక భార్య మృతి చెందిన ఘటన తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. నాలుగు రోజుల క్రితం సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి అనారోగ్యంతో మృతి చెందిన విషయం మనందరికీ తెలిసిందే. జక్కంపూడి కృష్ణమూర్తి సతీమణి మాజీ గ్రామ సర్పంచ్ జక్కంపూడి ప్రేమలత (68) భర్త మరణం జీర్ణించుకోలేక బుధవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. ఈ వార్త విన్న తెలంగాణ టిడిపి ఉపాధ్యక్షులు డా. వాసిరెడ్డి రామనాథం బిల్లపాడులోని జక్కంపూడి



ప్రేమలత నివాసములో ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ తల్లాడ మండల టీడీపీ అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వర్లు టీడీపీ నాయకులు నారపోగు ప్రసాద్ కల్లూరు మండలం టీడీపీ కార్యదర్శి విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ సామాగ్రి పంపిణీ

## మున్సిపల్ చైర్ పర్సన్ మొండ్డితోక లత జయకర్



**మధిర, సూర్యా మేజర్ న్యూస్:** పారిశుద్ధ్య కార్మికుల రక్షణే ధ్యేయంగా మధిర మున్సిపాలిటీ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ సామగ్రి హెల్మెట్, ఏప్రాన్, షూ,లను మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్ చేతుల మీదుగా కమీషనర్ అహమద్ సఫి ఉల్లా ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా మొండితోక లత మాట్లాడుతూ ఎండనక వారానక అన్ని అవసరాలను శ్రమిస్తున్న పారిశుధ్ధ్య కార్మికుల రక్షణే మున్సిపాలిటీ ముఖ్య ధ్యేయమని అన్నారు.(ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ విద్యాలత , 17వ వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర రావు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పని చేయండి





చిన్నమండ గ్రామంలో పర్యటించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్

**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్నమండవ గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్ పర్యటించారు గ్రామంలో కార్యకర్తలతో మాట్లాడుతు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీతో గెలిపించటానికి అందర కృషి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల ఎలక్షన్ గా ప్రతి ఒక్కరూ పనిచేయాలని గ్రామంలో ఎటువంటి గ్రూపులు లేకుండా పార్టీకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనిచేయాలని మండల గ్రామ నాయకులు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు దూసరి శ్రీరాములు, పచ్చగాని లక్ష్మణ్ సీతంపేట సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాటిన పుల్లయ్య, మాజీ చిన్నమండ గ్రామ శాఖ అధ్యక్షుడు పర్చగాని కృష్ణ, ఆత్మకూరి రవికుమార్ నాయకులు కోయ నాగేశ్వరరావు, తోమాటి వెంకట్ రెడ్డి, మొగిలి అద్దయ్య, కాసిమాల అశోక్, మొగిలి కృష్ణ, నాగేశ్వరరావు, చిన్న కృష్ణ, మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణి

## అందించిన మిట్టపల్లి బ్రదర్స్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పెనుబల్లి మండలంలోని వివిధ పాఠశాల ల్లో పంపిణి చేశారు. టేకులపల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి వెంకట రామారావు జ్ఞాపకార్థం వారి కుమారులు విజయ లక్ష్మీ ఫ్యాన్సీ, విజయ లక్ష్మి మొబైల్స్ యజమానులు మిట్టపల్లి నరేంద్ర కుమార్, మిట్టపల్లి నవీన్, మిట్టపల్లి కిరణ్ లు వితరణ చేశారు. మండలంలోని గంగదేవి పాడు, తాళ్లపెంట, కొమ్ముగూడెం, పెరుకుంట, బ్రాహ్మల్లాకుంట, కారాలపాడు, గ్రామాలలోని యుపిఎస్, జడ్ పి పి పాఠశాలలలో విద్యార్థులకు 10 వేలు విలువ కలిగిన నోటు పుస్తకాలు అందించారు. గత కొన్ని సంవత్సరాలుగా వారి తండ్రి వెంకట రామారావు జ్ఞాపకార్థం స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ... అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, స్వచ్ఛంద సంస్థలకు తమ వంతు సేవలు చేస్తూ నిత్యవసర వస్తువులు, ఇతర సామాగ్రిని పంపిణీ చేస్తూ సేవలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా మిట్టపల్లి సోదరులను పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వేముల సురేష్, అనుమోలు సాంబశివరావు, కాటేపల్లి నాగ ప్రసాద్, వందనపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలు బలోపేతం చేయాలి



మూత్తమాల పులిఫ్ సంస్మరణ సభలో బొంతురాంబాబుసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు

**వైరా.సూర్యమేజర్ న్యూస్:** ప్రజా ఉద్యమాలు బలోపేతం అమరులకు నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. బుధవారం వైరా మండలం విప్పలమడక గ్రామంలో సిపిఎం సీనియర్ సభ్యుడు ముత్త మాల పులిప్ సంతాప సభ గ్రామ తాజా మాజీ సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య అధ్యక్ష తన జరిగింది. ఈ సందర్భంగా పులిప్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు పూల మాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ విప్పలమడక గ్రామం గరిడేపల్లి వెంకటేశ్వరరావు నాయకత్వంలో వర్గ ఉద్యమాల దిక్సూచి గా నిలిచింది అన్నారు, అనాడు వెట్టిచాకిరి పోవాలని, కూలీ పెరగాలని వ్యవసాయ కూలీలు, పాలేరులు పోరాటం చేస్తే నేడు పాలకులు 14 గంటలు పని చేయాలనే చట్టం కార్పొరేట్ సంస్థలు లాభాలు కోసం చేశారు అని అన్నారు నాడు, నేడు ఏనాడైనా శ్రమ దోపిడి కి వ్యతిరేకంగా ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ లో సంపద కేంద్రీకృతమై ప్రభుత్వం పై పట్టు బిగించింది అన్నారు, గరిడేపల్లి, బోడేపూడి ప్రజలు అభిమానంతో ఎన్నికలలో గెలిస్తే నేడు కార్పొరేట్ చందాలతో ప్రజా ప్రతినిధులు గెలిచి కార్పొరేట్ సంస్థలు రక్షణ కోసం పనిచేస్తున్న పరిస్థితి ఏర్పడింది అని అన్నారు. ప్రజలను ఇబ్బందులు కు గురిచేసే విధానాలకు వ్యతిరేకంగా రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలు పోరాటాలు ఉధృతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బాణాల శ్రీనివాసరావు సిపిఎం శాఖ కార్యదర్శి కొల్లా వెంకటేశ్వరరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంధి సిపిఎం నాయకులు వెంకటాచారి గరిడేపల్లి శ్రీనివాసరావు, పుల్లారావు సుబ్బారావు, సత్యం,కళావతి ,జ్యోత్స్న ప్రభాకర్ ,సామేలు, శీను యోహాను చిరంజీవి కాంగ్రెస్ నాయకులు అర్జున్ రావు, వీరభద్రం బంధువులు స్నేహితులు పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి జోహార్లు అర్పించారు.

# రాధాకృష్ణ మందిరంలో చోరీ

**సూర్య ప్రతినిధి ఖమ్మం :** ఐదుగురు గుర్తుతెలియని దొంగలు ఖానాపురంలోని శ్రీ రాధాకృష్ణ మందిరం గుడి ఉండి మంగళవారం





రాత్రి దొంగిలించినారు అక్కడ సిసి పుటేజిలో ఈ వివరాలు నమోదు అయ్యాయి ఎరెవరైనా గుర్తుపడితే దగ్గర్లో ఉన్న ఖానాపురం పోలీస్ స్టేషన్కు తెలియ చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు దీనిపై వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు

## నేషనల్ హైవే ప్రాజెక్టు పనులకు భూసేకరణ నిమిత్తం ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్

ఖమ్మం, (సూర్య బ్యూరో): నేషనల్ హైవే ప్రాజెక్టు పనులకు భూసేకరణ నిమిత్తం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్, నేషనల్ హైవే ధాంసలాపురం ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ కోసం భూసేకరణ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ లో భూమి కోల్పోతున్న వారికి సరైన నష్ట పరిహారం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. నేషనల్ హైవే, రోడ్లు భవనాల ఇంజనీరింగ్ అధికారులు పెగ్ మార్క్ చేసి, కావాల్సిన భూసేకరణ కు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, నేషనల్ హైవే అధికారులు తదితరులు ఉన్నారు.



## తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల



ఖమ్మం సూర్య ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ గా నియమితులైన గౌరవ జిష్ణు దేవ్ వర్మ పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

## అమ్మ ఫౌండేషన్ ద్వారా 30 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు పంపిణీ

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** మధిర నియోజకవర్గం ఊహించిన విధంగా అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు.బుధవారం ఎర్రుపాలెం శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో 30 మంది దివ్యాంగులకు అమ్మా ఫౌండేషన్ ద్వారా రెండు లక్షల రూపాయలు విలువచేసే ట్రై సైకిళ్లను మల్లు నందిని చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లు నందిని మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని అన్నారు. తమ కుటుంబం నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. ప్రజలు అధైర్య పడవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి,మధిర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్,కోనా.ధనికుమార్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తల్లపురెడ్డి నాగిరెడ్డి, మండల సీనియర్ నాయకులు అనుమోలు. వెంకటకృష్ణారావు,మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఎస్.కె ఇస్మాయిల్,క్లస్టర్ ఇంచార్జి కంచర్ల వెంకట నరసయ్య,సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్ కే జాన్ బాషా, మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు,వేజెండ్ల సాయికుమార్,దేవరకొండ రాజీవ్ గాంధీ,గుడేటి బాబురావు,దేవరకొండ.శ్రీను శీలం వెంకటరామిరెడ్డి,నన్నపనేని రామారావు,కర్నాటి సుధాకర్ రెడ్డి, యన్నం.పిచ్చిరెడ్డి,పిల్లి బోసు,ఎస్కే సాబాషా, పసుపులేటి వెంకటనారాయణ,రంగారావు ,లక్ష్మణ్,రాజేష్,శ్రీకాంత్,వేమిరెడ్డి వెంకట్ రెడ్డి, బుర్ర నారాయణ,







జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు తోపుడుబండి చేయూత

### లక్ష రూపాయల స్టేషనరీ బుక్స్ వితరణ





**కల్లూరుటౌన్, సూర్య న్యూస్ (జులై31) :** కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు తోపుడుబండి చేయూత నిచ్చింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు బుధవారం తోపుడుబండి చైర్మన్ సాధిక్ ఆలీ లక్ష రూపాయలు విలువ గల స్టేషనరీబుక్స్ వితరణ చేయడం జరిగింది. విద్యార్థులు రాయటం, చదవటం రావాలని ఉద్దేశంతో కాఫీ రైట్ బుక్స్, డైరీ, టేబుల్ బుక్స్, తెలుగు, ఇంగ్లీష్ నిఘంటువు తెలుగు, హిందీ చూచిరాత కాపీ బుక్స్, ఏ ఫోర్ నోట్ బుక్స్ సుమారు 300 మంది విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తెలుగు, ఇంగ్లీష్ హిందీ చదవటం, రాయటం మూడు భాషల్లో తర్ఫీదు నివ్వటానికి ప్రతి ఒక్క విద్యార్థికి ఒక్కో భాషకు ఒక్కొక్క కాపీ అందించి సుమారు లక్ష రూపాయలు విలువగల స్టేషనరీ బుక్స్ అందించడం జరిగిందని, వీటితో పాటు ఆడపిల్లలకు ప్రత్యేకంగా సానిటరీ నాప్కిన్స్ అందించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తోపుడుబండి ఫౌండేషన్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్కే సాధిక్ అలీ, కల్లూరు మండల నోడల్ ఆఫీసర్ ప్రత్తిపాటి నివేదిత,స్టాఫ్ సెక్రటరీ మోదుగు వెంకటేశ్వరరావు ,సీనియర్ ఉపాధ్యాయుని జొన్నలగడ్డ నాగలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పసుపులేటి వీర రాఘవయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సాదిక్ అలీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బ్యాంకుల వద్ద ఉదయం నుంచి రైతుల క్యూ









**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్రప్రభుత్వం రైతుల వ్యవసాయ రుణాలు మాఫీ చేశామని పత్రికల్లో వార్తలు రాగానే రైతులు బ్యాంకుల దగ్గర క్యూ కట్టారు. తన వ్యవసాయ రుణం ఎంత మాఫి అయిందో తెలపాలని బ్యాంకు ముందు లైను కట్టారు బ్యాంకుల వద్ద అన్నదాతల రద్దీ పెరిగింది రుణమాఫీ జరిగిందా లేదా మళ్లీ క్రాప్ లోన్ తీసుకోవచ్చా అంటూ వివరాలు తెలుసుకునేందుకు ఉదయం నుంచి తిరుమలాయపాలెం లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు వద్ద కు రైతులు అధిక సంఖ్యలో వచ్చారు బ్యాంక్ అధికారులు వారు అడిగిన ప్రశ్న అన్నిటికి ఓపిగ్గా సమాధానం ఇచ్చి పంపించారు

## ఐఎన్టియుసి ఆధ్వర్యంలో క్యాబ్ డ్రైవర్స్ సమావేశం





**ఖమ్మం, (సూర్య బ్యూరో) :** ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ లో జరిగిన మీటింగ్ లో ఖమ్మం జిల్లా ఆల్ కార్స్ డ్రైవర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు తుంబూరు దయాకర్ రెడ్డి నేతృత్వంలో ఐ.ఎన్.టి.యు.సి లో తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ కం వర్కర్స్ యూనియన్ లో చేరికలు జరిగినాయి ఈ సమావేశంలో తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బి. రామకృష్ణారెడ్డి రాష్ట్ర సెక్రెటరీ కే. ఉపేందర్ రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ సెక్టార్ అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్అండ్ వర్కర్స్ యూనియన్ లో ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఎన్.విజయవర్మ, జిల్లా జనరల్ సెక్రెటరీగా ఎన్.జీవన్ సాగర్ కార్యవర్గ సభ్యులు పి.పాపారావు, డి. శ్రీనివాస్, ఎం. సాయి కృష్ణ,సి.హెచ్ మధు ,ఎస్.కే రసూల్ కే.సత్తిబాబు, ఎస్.కే దస్తగిరి తుంబురు దయాకర్ రెడ్డి సమక్షంలో చేరడం జరిగినది కార్యక్రమానికి గౌరవ న్యాయ సలహాదారులు ఎన్..నిరంజన్ రెడ్డి జిల్లా నాయకులు, నగర కమిటీ అధ్యక్షుడు ఎన్.నరేష్ నాయుడు ఖమ్మం జిల్లా ఆల్ కార్స్ డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ జలాలు విడుదలకు మంత్రి తుమ్మల కృషి



ఖమ్మం సూర్య ప్రతినిధి : నాగార్జున సాగర్ జలాల విడుదల కోసం ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఆయకట్టు రైతాంగం కోసం మరియు తాగునీటి కష్టాలు తీర్చడం కోసం ఎడమ కాలువ సాగర్ జలాలను వెంటనే విడుదల చేయాలని ఇరిగేషన్ మంత్రిని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరగా , తేది 02.08.2024 నాడు సాగర్ జలాలను విడుదల చేస్తామని మంత్రి తెలిపారు. దీనిమీద మంత్రి తుమ్మల ఆయకట్టు అధికారులు మరియు రైతులకు నీటిని వృధాకాకుండా వాడుకోవాలని సూచించారు.

# కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలి

- షేక్ యాకుబ్ షావలి,తోకల రమేష్.
- ఉపముఖ్యమంత్రి బట్టికి వినతి పత్రం అందజేత.
-అసెంబ్లీ వద్ద ప్రభుత్వ, ప్రతిపక్ష, కోల్ బెల్ట్ శాసనసభ్యులకు వినతిపత్రం అందజేత







ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని బుధవారం అసెంబ్లీ వద్ద ప్రభుత్వ ప్రతిపక్ష నేతలకు, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు విజ్ఞప్తిచేస్తూ వినతి పత్రాలు అందజేయడం జరిగిందని తరగతి ప్రగతిశీలసింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్ టుయు) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ యాకూబ్ షావలి, తోకల రమేష్ తెలిపారు. ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కోల్ బెల్ట్ శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, చెన్నూరు శాసనసభ్యులు వివేక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు, ఎంఐఎం శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ఓవైసీ, బిజెపి శాసనసభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి , టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు, ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డిలను అసెంబ్లీ వద్ద ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు నాయకత్వంలో వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి వేతనాలు పెంచలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అధికారంలోకి వస్తే సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలల కాలం గడుస్తున్న ఇంతవరకు వేతనాల పెంపు ప్రస్తావనే లేదన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్నామని, కోల్ ఇండియాలో అమలవుతున్న వేతనాలు అమలు చేయకుండా, చట్టబద్ధ హక్కులు ఏవి కూడా అమలు చేయకుండా ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదన్నారు. 2017 నుంచి కనీస వేతనాలను సవరించకుండా ప్రభుత్వాలు యాజమాన్యాల కనుకూలంగా వ్యవహరిస్తున్నాయని, చాలీచాలని వేతనాలతో అత్యంత, దుర్భరమైన జీవితాలు గడుపుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు తక్షణం వేతనాల పెంపు తప్పనిసరి గా చర్యలు తీసుకోవాలని అన్నారు. వేతనాల పెంపుకై ప్రభుత్వ ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.లేనట్లయితే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీకైనా పిలుపు ఇవ్వాల్సి వస్తుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

# హరితవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్









భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్న్యూస్) – వనమహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన హరితవనాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశీలించారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతినగర్ గ్రామపంచాయతీ మోడల్ అంగన్వాడి మరుగుదొడ్లు, రేగళ్ల, బావోజీనగర్తండాల్లో ఏర్పాటు చేసిన హరితవనాలను పరిశీలించారు. ముందుగా ప్రశాంతినగర్ గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద అంగన్వాడీ పాఠశాలలో చిన్నపిల్లలు, గర్భిణీలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన మోడల్ మరుగుదొడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వనమహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తుందని, రాష్ట్రంలో అడవులను పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రేగళ్ల గ్రామంలో ఖాళీగా ఉన్న 12 ఎకరాల అటవీ ప్రాంతంలో 6000 మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా ఉసిరి, చింత, నేరేడు, వేప, రాగి, వెలగా, సీతాఫలం, మామిడి తదితర మొక్కలను నాటినట్లు తెలిపారు. మొక్కకు మొక్కకు మధ్యసరైన దూరము, ఒక పెద్ద మొక్క తదుపరి ఒక చిన్న మొక్క ఉండే విధంగా ప్లాంటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. మరల గ్రామంలోని యువకులతో పాటు నేను కూడా వస్తాను అందరం కలిసి నాటిన మొక్కలకు పాదులు చేద్దామని తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా స్థానిక అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో ప్రయోగాత్మకంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఒక నీటి కుంట ఏర్పాటు చేసి అజోల్లా పంపకం చేపట్టాలని సూచించారు. అనంతరం మైలారం గ్రామంలో మునగ ప్లాంటేషన్ సందర్శించి ఎన్ఆర్జిఎస్ ద్వారా మునగ పంటను వేస్తున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు, సబ్సిడీలు అందుతాయని తెలిపారు. రైతులు ఒక పంట మీదనే ఆధారపడకుండా సీజన్ వారీగా పంటను పండిస్తూ, ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవిపల్లి, ఎంపీఓ, అసిస్టెంట్ ఇంజనీర్, ఏపీవో ఈజీఎస్, గ్రామపంచాయతీ సెక్రటరీ, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధిహామీ పథకం సిబ్బంది, పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



అశ్వాపురం, సూర్య(మేజర్న్యూస్)– మండలపరిధిలోని జగ్గారం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గత కొన్నేళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ప్రధాన ఉపాధ్యాయులు తిరునగరి భాస్కర సూరి ని బుధవారం బారాజల కర్మాగార ఉద్యోగి,ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలోని జగ్గారం పాఠశాలలో తొమ్మిదేళ్ల సుధీర్ఘ విద్యా బోధనలో అనేకమంది విద్యార్థులను పై చదువులకు పంపడంలో కీలక పాత్ర పోషించారు అని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో అంకితభావంతో పని చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల పాల్గొన్నారు.

# ఢిల్లీలో జరగబోయే మాల మహానాడు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – ఢిల్లీ కేంద్రంలో ఈనెల 9న, జరగబోయే మాలల మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మాల మహానాడు అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజు పిలుపునిచ్చారు.బుధవారం పట్టణపరిధిలోని ఏఎంసి కాలనీలో పుట్ట రవి అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ హాజరై మాట్లాడారు. ఈనెల 9న ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద మాలల మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని తెలిపారు.మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండల కేంద్రాల నుండి, మారుమూల ప్రాంతాల నుండి మాల యువతి యువకులు మాల మేధావులు, మాల ఉద్యోగులు, మాల విద్యార్థులు, మాల మహిళలు ఐక్యతతో ఈ మహాధర్న కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బర్ల రామకృష్ణ, బట్ట రాఘవులు, సామెల్, నాని బాబు, శ్యామ్, రాజు, కృష్ణ, శ్రీను, సందీప్,హరీష్ ఏసు, తదితరులు పాల్గొన్నారు.

# రద్దీ దృష్ట్యా సింగరేణి స్కూల్ బస్సుల సంఖ్యను పెంచాలి

-ఏరియా ఎస్ఓటు జీఎం డికి వినతిపత్రం అందజేసిన బాబురావు



మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్ )– మణుగూరు ఏరియా పివి కాలనీ సింగరేణి పాఠశాలకు విద్యార్థిని, విద్యార్థుల పెరుగుతున్న రద్దీ రీత్యా స్కూల్ బస్సుల సంఖ్యను పెంచాలని కోరుతూ మణుగూరు సామాజిక సేవకులు కర్నే బాబురావు బుధవారం ఏరియా ఎస్ఓటు జీఎం డి.శ్యామ్ సుందర్ కి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి పాఠశాలలకు సెంట్రల్ సిలబస్ ప్రవేశపెడుతున్నారన్న సీఎండి బలరాం హామీ సింగరేణి పాఠశాలలకు ఉన్న పేరు ప్రఖ్యాతులు ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్ల నేపథ్యం పివి కాలనీ సింగరేణి పాఠశాలకు విద్యార్థిని, విద్యార్థుల చేరికలు రద్దీ పెరుగుతున్నాయన్నారు. సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా శ్రీ సత్య సాయి చెవిటి, మూగ పాఠశాల విద్యార్థుల రాకపోకలకు కూడా ఈ బస్సులే ఆధారం అని దీంతో కొత్తగా ప్రవేశపెట్టిన బస్సులు సరిపోవటం లేదన్నారు. అదనంగా మరి కొన్ని బస్సులు పెంచాలని కోరారు. వీలైనంత త్వరగా సెంట్రల్ సిలబస్ పాఠ్యాంశాలు బోధన ప్రారంభించాలని, అన్ని అంశాలలో పాఠశాల పై సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ పర్యవేక్షణ ఉండాలని ఆయన కోరారు. తమ విజ్ఞప్తిని మన్నించి సకాలంలో బస్సులు ప్రారంభించినందుకు సింగరేణి యాజమాన్యానికి ఏరియా జీఎంకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )–




బుధవారం ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన గోదావరి వరదల కంట్రోల్ రూమ్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కంట్రోల్ రూమ్ లో నిర్వహిస్తున్న సేవలు గురించి అక్కడున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ ద్వారా వరద ప్రవాహం కి సంబంధించిన పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ కు వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదు పై తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## లైటింగ్ డెకరేషన్ సౌండ్స్ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయం

### –ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –





పాల్వంచ లైటింగ్, డెకరే షన్, సౌండ్స్, ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ కార్యా లయాన్ని స్థానిక అల్లూరి సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేశారు. బుధవారం కార్యాలయ ప్రారంభో త్సవా నికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు అన్నారపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఇట్టి వెంకట్రావు, శనగరపు శ్రీనివాసరావు, వైఎస్ గిరి, ఎస్ కే లాల్ పాషా, వేములపల్లి రాజశేఖర్, భూక్యా విజయ్, రంజిత్, కోమటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు యండ్ అన్వర్, ప్రధాన కార్యదర్శి కట్ల రమేష్, అంబటి వెంకట్, నంది వీరభద్రరావు, కే కార్తీక్ కోట్ల ప్రభాకర్, బి వెంకట్, గుర్రం ప్రసాద్, కత్తి శీను పి శ్రీనివాస్ రావు, ఆర్ వీరయ్య మస్తాన్ లు సాబీర్ పాషా ని శాలువాలతో సన్మానించారు.

## రైతుల రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన

### –టిడిపి అధ్యక్షులు ఎండి వలీ పాషా..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )–



హక్కు పత్రాలతో సంబంధం లేకుండా వ్యవసాయ పెట్టుబడి కోసం పాస్ పుస్తకాలు పహనీలపై రుణాలు తీసుకున్న రైతుల రుణాలను మాఫీ చేస్తూ రుణమాఫీ ని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి వలీ పాషా బుధవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి హామీలు అమలు చేస్తున్న క్రమంలో రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో తెలుగుదేశం పార్టీ కీలక బాధ్యతలు తీసుకుందని అన్నారు రైతులు పెట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మారిందని అన్నారు రైతు కుటుంబంలో నుంచి వచ్చిన వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కు రైతుల సాధకబాధలు తెలుసని కాబట్టే రైతుల రుణమాఫీ త్వరగతిన జరిగిందని అన్నారు ఈ దిశలోనే రుణమాఫీ పట్ల మండల తెలుగుదేశం పార్టీ రైతు సంఘం నాయకులు గద్దిపాటి సత్యం, కోపరేటివ్ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్పు, కనితి లక్ష్మడు, నాయుడు సుబ్బారావు, నాయుడు వీరస్వామి, బంధం శ్రీనివాసరావు, ధర్మారావు హర్షం వ్యక్తం చేశారు.

# కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి తీవ్ర అన్యాయం

### – స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలి.
### – కేంద్ర బడ్జెట్ ను సవరించి వ్యవసాయ రంగానికి అధిక నిధులు కేటాయించాలి
### – సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు.
### – కేంద్ర బడ్జెట్ ప్రతులు దగ్ధం చేసిన రైతు సంఘం నాయకులు

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) –



2024–25 సంవత్సరానికి పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయరంగాన్ని పూర్తిగా మోసం చేసేసిందని సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఆరోపించారు. రైతు వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్‌ను సవరించి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకెఎస్) ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకున్నది విమర్శించారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చేందుకు ఈ బడ్జెట్ పూనుకోలేదు, పైగా ఎరువులకు ఇస్తున్న సబ్సిడీలో కోత పెట్టేందుకు పూనుకుందన్నారు. 14 వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను పెంచామని ఆర్థికమంత్రి ప్రకటించారుకానీ, స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులుపెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించలేదని విమర్శించారు. కౌనుగోలుకు చట్టబద్ధత కల్పించాలిని, ఎరువుల సబ్సిడీకి కేటాయించాల్సిన పద్దుకు కోత విధించిందిని, కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం దేశంలో సగం మందికి పైగా ఉపాధిని చూపిస్తున్న వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించేందుకు సిద్ధం కావడం లేదని విమర్శించారు. రుణమాఫీ ప్రస్తావనే తీసుకురాలేదనీ సహకార రంగాన్ని బడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు పూనుకుంటుందన్నారు. ఆహార సబ్సిడీగానీ, వడ్డీమాఫీ పథకానికి గానీ, వ్యవసాయ పరిశోధనలకు గానీ, పెరిగిన బడ్జెట్‌కు అనుగుణంగా కూడా నిధులు పెంచలేదు, వడ్డీమాఫీ పథకానికి 2022–23 సంవత్సరంలో రూ.23,000ల కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు రూ.22,600 కోట్లు మాత్రమే కేటాయించిందని తెలిపారు. రీసెర్చ్ కొరకు 2022–23 సంవత్సరంలో రూ.1836 కోట్లు ఖర్చుచేస్తే ఇప్పుడు రూ.1200 కోట్లు మాత్రమే కేటాయించారనీ, రీసెర్చ్ మొత్తాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్తున్నారన్నారు. పంటల భీమా పథకంలో కూడా నిధులు కోత పెట్టారని, ప్రధానమంత్రి ఫసల్‌బీమా పథకాన్ని భీమా కంపెనీలకు కాకుండా రైతాంగానికి ఉపయోగపడే విధంగా మార్చాలన్న రైతుల డిమాండ్ నెరవేర్చే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. రైతులకు పెన్షన్ ఇవ్వాలన్న డిమాండ్‌ను కూడా నెరవేర్చలేదని, ఉపాధిహామీ పథకానికి కోతలు పెట్టిందని, తెలంగాణ రాష్ట్రానికి విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేసేందుకు పూనుకోలేదని, సాగునీటి ప్రాజెక్టులలో పాలమూరు, రంగారెడ్డితో సహా ఏ ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు, ఇక్కడి నుండి ఎన్నికైన 8 మంది పార్లమెంట్ సభ్యులు కేంద్రంపై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, రైతు సంఘం జిల్లా నాయకులు శనగారపు శ్రీనివాస్, బానోతు రంజిత్, భూక్య విజయ్, బాదావత్ శ్రీను, ప్రజాసంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, వైఎస్ గిరి, వేములపల్లి శేఖర్, ఎస్ కే.లాల్ పాషా, కోమటి శ్రీనివాసరావు, సురేష్, కోటి నాగేశ్వరరావు, బావ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఎంపీడీవో

### – రోగుల పట్ల వైద్యులు స్నేహపూర్వకంగా ఉండాలి
### – ఎంపీడీవో బి.అశోక్



చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) – ఆస్పత్రికి వివిధ రోగాలతో వచ్చిన ప్రజలతో ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు, స్నేహపూర్వ కంగా ఉండి వారికి వైద్యసేవలు అందించాలని చంద్రుగొండ ఎంపీడీవో బి అశోక్ సూచించారు. బుధవారం చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీవో బి అశోక్ ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సౌకర్యాలు గురించి ప్రజలనుంచి నేరుగా తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వచ్చే రోగుల పట్ల స్నేహపూర్వకంగా ఉండి వైద్య సేవలు అందించాల న్నారు. అలాగే గ్రామాల్లో జ్వరాలు వ్యాప్తి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి అక్కడ వైద్య సేవలు అందించాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆస్పత్రి ప్రాంగణంలో వర్షపు నీరు నిలవడంతో వెంటనే స్పందించిన ఆయన పంచాయతీ నిధుల ద్వారా కంకర్ చిప్స్ పోడి పోయించి చదును చేయించారు. ఆసుపత్రిలో ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేశారు, రావికంపాడు ఉపకేంద్రంలో విద్యుత్ వైరు చోరికి గురికావడంతో ఉపకేంద్రంలో సరఫరా నిలిచిపోయింది. ఈ విషయం తెలుసుకొని సర్వీస్ వైరుని కొనుగోలు చేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యా ధికారి డాక్టర్ కనకం తనూజా, హెల్త్ సూపర్వైజర్స్ సుమతి, బుజ్జమ్మ, హెడ్‌నర్స్ లావణ్య, ఫార్మా సిస్టర్ లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎల్‌టి.కిరణ్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రశాంత్, పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

కొత్తగూడెం,,సూర్య (మేజర్ న్యూస్ )–



ఫోక్సో కేసులో ముగ్గురు జీవిత ఖైదు విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తిట ఎఫ్ఎసి – మొదటి అదనపు జిల్లా జడ్జి, ఎస్ డి పి ఎస్ స్పెషల్ జడ్జ్ ) పాటిల్ వసంత్ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి . 8వ తరగతి చదువుతున్న మైనర్ అమ్మాయి కిరాణా షాప్ లో వెళ్లి వస్తువులు కొనుక్కొని తిరిగి వస్తుండగా రోడ్డుపై ఒక వ్యక్తి బైక్ పైన కూర్చొని మణుగూరు పక్కన ఉన్న అడవిలోకి తీసుకొని వెళ్లి ముగ్గురు కలిసి మానభంగం చేసినారని మణుగూరు అశోక్ నగర్ కాలికి కాలనీకి చెందిన దేగల యశ్వంత్, నిట్ట ప్రశాంత్ , సిద్ది నరేష్ అను వారి పేర్లను తెలుసుకొని మణుగూరు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. రమేష్ బాబు కేసు నమోదు చేసుకున్నారు. దర్యాప్తులో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.భాను ప్రకాష్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు డాక్టర్ శబరీష్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు.

కోర్టులో 17 మంది సాక్షులను విచారించిన అనంతరము కేసు పూర్వాపరాలు పరిశీలించి ముగ్గురు నేరం చేశారని కోర్టు భావించి ముగ్గురికి జీవిత ఖైదు మరియు ఒక్కొక్కరికి 2000/– రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ, మైనర్ అమ్మాయికి ఐదు లక్షల రూపాయలు ను జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఫిక్స్ డిపాజిట్ చేయాలని జడ్జి తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ నిర్వహించారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్ మణుగూరు పిసి ఎం అశోక్, కోర్టులైజాన్ ఆఫీసర్ ఎస్ కే ఏ ఘని లు సహకరించారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో కంచర్ల హరీష్

**-ఐయూసీ యాప్ ద్వారా ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి**



జూలూరుపాడు, సూర్య, (మేజర్ న్యూస్) – మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి గుండెపుడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కంచర్ల హరీష్ కుమార్ నామినేషన్ వేసారు. అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన హరీష్ కుమార్ మాట్లాడుతూ గత డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ కి తన వంతు ప్రచార కార్యక్రమం నిర్వహించానని, రాందాస్ నాయక్ తెలుగులో భాగస్వామ్యం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ఆశీసులతో నామినేషన్ వేయడం జరిగిందన్నారు. కావున జూలూరుపాడు మండల యువతి, యువకులు, ప్రజలు ఐయూసీ యాప్ ద్వారా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా భారీ మెజారిటీ తొ గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. తన గెలుపుతో గ్రామాల్లోని వివిధ ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చూస్తానని చెప్పారు. మండల యువత అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)– విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి లోని అచ్యుతాపురం రోడ్ లోని ఒక పామాయిల్ తోటలో బుధవారం జరిగి౦ది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలలోకి వెళితే దమ్మపేట గ్రామానికి చెందిన చిట్టాటి సూర్యనారాయణ (39) ఒక పామాయిల్ తోట యజమాని వద్ద ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలోనే పామాయిల్ గెలలు కోసం ట్రాక్టర్ తో పామాయిల్ తోటకు వెళ్లిన సూర్యనారాయణ కరెంట్ షాక్ తో మృతి చెందాడని తోటలో పనిచేస్తున్న కూలీలు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పని చేసిన చోటనే గుర్తింపు ఉంటుంది - డాక్టర్ మనిష్ రెడ్డి..



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగరీత్యా బదిలీ ప్రక్రియ అనేది సర్వసాధారణం అని రేపు విధి నిర్వహణలో భాగంగా పనిచేసిన చోటనే ఉద్యోగస్తులకు మంచి గుర్తింపు ఉంటుందని గుండాల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ మనిష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు బదిలీపై వెళ్తున్న సి హెచ్ ఓ శ్రీహరి, హెచ్.వి పద్మ, స్టాఫ్ నర్స్ స్వప్న ను ఆసుపత్రి సిబ్బంది ఘనంగా పట్టు శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనీష్ రెడ్డి, డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఇంతకాలంగా మారుమూల ప్రాంతంలో వారు అందించిన సేవలు హర్షించదగిన విషయమన్నారు. ముగ్గురు ఉద్యోగస్తులలో ప్రతి ఉద్యోగి 10 సంవత్సరాల పైబడి మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో సేవలందించడం మండల ప్రజలకు ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్య భవిష్యత్తుకు పునాది

**-విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలం**

**గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు అన్ని వసతుల తో ఏర్పాట్లు చేశాం**

**- పిల్లలు చదువులో రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి**

**-భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి, రాహుల్**





భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):– విద్య భవిష్య త్తుకు పునాది అని, విద్యుతోనే మనం ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని భద్రాచలం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ అన్నారు.గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న బెస్ట్ అవైలబుల్ పాఠశాల లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకున్న గిరిజన విద్యార్థిని విద్యార్థుల తో ఖాళీ సీట్లను లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు.. బుధవారం భద్రాచలం ఐ టి డి ఏ కార్యాలయము నందు తమ చాంబర్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థుల విద్య అభివృద్ధి కొరకు కావల సిన వసతి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని,తెలిపారు.. ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి ఖమ్మం జిల్లాలోని గిరిజన బాల,బాలికలు 29 మంది దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, కమిటీ సభ్యుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ ద్వారా బాల బాలికలను ఎంపిక చేశామని తెలిపారు. ఆరవ తరగతిలో రెండు సీట్లకు గాను ముఖర చైతన్య, తుమ్మిశెట్టి నక్షత్ర ,ఎరుకల కులానికి చెందిన వారని, ఎనిమిదవ తరగతిలో హరీష్, కృష్ణ, కిషోర్, సూర్య, తేజ, భాను ప్రకాష్ ,స్వాతిక ,లంబాడ కులం నాకు చెందిన బాలురకు కేటాయించబడినదని, ఫణి కుమార్ ఎరుకల కులానికి చెందిన బాలుడని, 9వ తరగతిలో వడితియా నాని, లంబాడ కులానికి చెందిన వారు లక్కీ డ్రాలో సీట్లు లభించాయని ఆయన అన్నారు. 6,8,9 కేటగిరీలలో ఐదుగురిని వెయిటింగ్ లిస్టులో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసామని ఆయన తెలిపారు. డ్రా ద్వారా ఎంపిక చేయబడిన విద్యార్థులు, వారి తరగతులలో చేరకపోతే వెయిటింగ్ లిస్టులో ఉన్న విద్యార్థులకు ఆ సీట్లు కేటాయించబడతాయని ఆయన పేర్కొన్నారు. తల్లి,దండ్రులు తమ పిల్లలను బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చేర్పించి ఉన్నత విద్య అభ్యసించే విధముగా తమ పిల్లల భవిష్యత్తు కొరకు కృషి చేయాలని ఆయన పిల్లల తల్లిదండ్రులకు సూచించారు... బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ఎంపికైన విద్యార్థుల ను అభినందిస్తూ బాగా చదివి మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, డీఈఓ కార్యాలయం సి ఎం ఓ రాజశేఖర్, ఏవో నారాయణరెడ్డి, అకౌంటెంట్ శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు, డ్రగ్స్‌కి విద్యార్థులు దూరంగా ఉండాలి

**- కొత్త చట్టాల పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి**

**- వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదు**

**- సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న**






చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)– మాదకద్రవ్యాలు, డ్రగ్స్, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న సూచించారు. బుధవారం సెయింట్ జోసెఫ్ పాఠశాలలో నూతన చట్టాలపై, డ్రగ్స్ పై, విద్యార్థులకు సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలోనే మంచి ప్రవర్తన కలిగిన విద్యార్థులుగా పేరు తెచ్చుకో వాలన్నారు. నేడు ముఖ్యంగా డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వల్ల జ్ఞాప కశక్తిని కోల్పోయి మత్తులో దొంగతనాలు, అఘా యి త్యాలు, మానభంగాలకు, పాల్పడి తమ నిండు జీవితాన్ని నాశనం చేసుకోని జైళ్ల పాలవుతున్నారన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ల వినియోగం ద్వారా కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడి ఇలాంటి అలవాట్లకు పాల్పడుతు న్నారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. కొత్త వారికి మీ వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా ఇవ్వకూడదన్నారు. అలాగే దేశవ్యాప్తంగా కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయన్నారు. ఆ చట్టాలు కఠినంగా ఉండటంతో పాటు శిక్ష కూడా 45 రోజుల్లోనే అమలయ్యేలా చట్టం రూపుదిద్దుకోవడం జరిగిందన్నారు. మీ ప్రాంతాల్లో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన మాదకద్రవ్యాలు కొనుగోలు చేసిన, విక్రయించిన, రవాణా చేసిన, ఆ సమాచారాన్ని వెంటనే పోలీసులకు లేదా 100 సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. విద్యార్థు లందరూ చదువుల్లో మంచిగా రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి, మంచి పేరు ప్రతిష్టలు, తీసుకొచ్చేలా ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రిన్సిపల్ సిస్టర్ లత, వైస్ ప్రిన్సిపల్ లూర్దు, పోలీసులు అశోక్, రాంబాబు, శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్ద మొత్తంలో బెల్లం పట్టివేత..

## - అశ్వారావుపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు...
## - 11,962 కిలోల బెల్లం, 150 కేజీల అలం స్వాధీనం...





**కొత్తగూడెం క్రైమ్ సూర్య (మేజర్న్యూస్) -**

ఎక్సైజ్ యంత్రాంగం నాటుసారా కట్టడికి నిత్యం దాడులు నిర్వహిస్తు ఎక్కడిక్కడ నాటుసారా బట్టిల ధ్వంసం చేయడం, తయారు చేసిన చేసిన నాటుసారాను స్వాధీనం చేసుకోవడం, నాటుసారా అమ్మకాలు, రవాణ, వినియోగంపై ఉక్కుపాదం మోపుతున్నారు. శతకోటి ఉపాయాలకు అనంత కోటీ మార్గాలు అన్నట్లుగా... అక్రమార్కులు తమ సంపాదన కోసం పలు మార్గాల్లో నాటుసారా తయారీకి వినియోగించే బెల్లం, అలం సరపరా చేస్తున్న వాహనాలను కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డారు. ఖమ్మం జిల్లా కొత్తగూడెం ఎక్సైజ్ ఈఎస్ పరిధిలోని యెల్లెందు, అశ్వారావుపేట పరిధిలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లపరిధిలో భారీ మొత్తంలో బెల్లం, అలంను పట్టుకున్నారు. వివరాల్లోకి వేళితే.. కొత్తగూడెం నుంచి టేకులపల్లికి బెల్లం లారీలో లోడ్గా వస్తుందని వచ్చిన పక్కా సమాచారం మేరకు యెల్లెం దు ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్తో పాటు ఎక్సైజ్ ఎస్సై అక్షారావు, హెచ్సీలు బాబా, ఎస్కే.పాషాతో పాటు చారీ, మల్లికార్జునులు కలిసి యెల్లెందు ముత్యాలంపాడు క్రాస్రోడ్డు వద్ద బెల్లం లారీ కోసం మాటు వేశారు. అనుకన్నట్లుగానే బెల్లం లారీ రావడం జరిగింది. అందులో ఉన్న ముగ్గురిని బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ బెల్లాన్ని కొత్తగూడెం నుంచి టేకులపల్లికి చెందిన జరుపు బాపు తెప్పిస్తున్నాడనే సమాచారం మేరకు ఆతడి ఇంటి పై దాడి చేసి కొంత బెల్లాన్ని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా 8912 కిలోల బెల్లం, 150 కేజీల అలం, 40 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. జరుపు బాబుతోపాటు లారీలో ఉన్న ముగ్గురిపై కేసు నమో దు చేశారు. బెల్లం, అలంతో కలిపి రూ. 5 లక్షల విలువ ఉంటుందాని సీఐ తెలిపారు. వాహనాన్ని కూడ సీజ్ చేశామన్నారు.

**- అశ్వారావుపేటలో...**నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని మండలాలు, గ్రామాలు. ప్రస్తుతం ఏపీలో కలిశాయి. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లాలంటే.. మాత్రం తెలంగాణలోని ఆశ్వారావుపేట మీ దుగా వెళ్లాల్సిన పరిస్థితులు. ఏపీలోని గంగారెడ్డిగూడెం నుం చి ఏపీలోని కుక్కునూర్కు వెలు తున్న బెల్లం వాహనం తెలంగా ణలోని ఆశ్వారావుే ఎట మండ లం మీదుగా వెలుతుంది. వాహ నాల్లో తనిఖీ భాగంగా ఆటోట్రా లీని పట్టుకొని అందులో తని ఖీలు నిర్వహించగా 3050 కిలోల బెల్లం పట్టుబడింది. ఈ బెల్లాన్ని ఎక్కడి తీసుక వెలుతున్నావు, ఎవ్వరి కోసం తీసుక వెలుతున్నారని డ్రైవర్ను ప్రశ్నించినపుడు పతిలానా చోటా సామాగ్రి ఉందాని పతిలానా చోటికి తీసుకరావాలని అద్దె మాట్లాడుకున్నారని డ్రవర్ విచారణలో వెల్లడిరచాడు. గంగారెడ్డిగూడెం నుంచి కుక్కునూర్కు వెలుతున్నానని చెప్పాడు. డ్రైవర్తోపాటు బెల్లాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోద్నా చేసినట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ తెలిపారు. బెల్లం పట్టుకున్న వారిలో ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వర్రావు, ప్రతాప్, భరత్, రామకృష్ణలున్నారు. డీటీఎఫ్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ కొత్తగూడెం డిస్ట్రిక్ టాస్క్ ఫోర్స టీమ్ ఆధ్వర్యంలో భద్రాచలం, కొత్తగూడెం ప్రాంతాల్లో నాటుసారాపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 4 కేసులు నమోదు చేశారు. ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు, 43 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. 10 కిలోల బల్లెం, ఒక కేజీ అలం, పట్టుకోవడడంతో పాటు 200 లీటర్ల బెల్లంపానకాన్ని నేలపాటు చేశారు. బెల్లం ఆలం, నాటు సారా బట్టీలపై దాడులు నిర్వహించిన ఎక్సైజ్ సిబ్బందితోపాటు డిటి ఎఫ్ టీమ్ ను ఎక్సైజ్ కమిషనర్ ఈ శ్రీధర్, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరె క్టర్ కమలహాసన్ రెడ్డి, ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం ఎక్సైజ్ సూపరిండెంట్ జానయ్యలు అభినం దించారు.



# మూతపడిన తోకబంధాల పాఠశాల...

## - గిరిజన విద్యార్థులకు అన్యాయం చేయకండి
## - మా పాఠశాల కు ఉపాధ్యాయలను పంపించండి
## - తోకబంధాల గిరిజనులు ఆందోళన





సూర్య
27 Jul 2024 - Page 1
చదువుకు దూరమైనా విద్యార్థులు

**లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోనీ మారుమూల గిరి జన గ్రామ తోక బంధాల మండల కేంద్రం నుండి సు మారు 35 కీలో మీటర్లు ఉంటు ంది. మారు మూల గిరిజన గ్రామంలో అక్కడ చిన్నారులకు ప్రభుత్వం విద్య దూరం అవుతుంది. ఈ ఏడాది పాఠశాల పునః పారంభం నుండి అక్కడ రావాలసినా ఉపాధ్యాయలు రావడం లేదు.. ఈ విషయం మై మండల విద్య శాఖ అధికారికి తెలిపారు. ఇటీవల ఉపాధ్యాయ బదిలీలు జరిగాయి. బదిలీలో వేరే ఉపాధ్యాయలు వస్తారు అని గ్రామస్తులు ఎదురు చూసారు కానీ ఎవరు రాకపోవడంతో ఆ గిరిజన గ్రామం లో విద్యార్థులు చదువు కు దూరం అవుతున్నారు. గ్రామంలో సుమారు 12మంది విద్యార్థులు ఉన్నారు. పక్కా స్కూల్ భవనము ఉన్నా కూడా ప్రస్తుతం పాఠశాలకు తాళాలు వేసి ఉన్నాయి. ధీనితో అక్కడ గిరిజనలు వారి పిల్లల భవిష్యత్తు గురించి అదోళన వ్యక్తం చేస్తు న్నారు. మేము గిరిజనలము మాకు అన్యాయం చేయకండి.. మా పాఠశాలకు ఉపాధ్యాయులను పంపించండి అంటూ జిల్లా కలక్టర్ తో పాటు సంబంధిత విద్యాశాఖ అధికారులకు వేడుకుంటున్నారు.

# బి.ఎస్.ఎన్.ఎల్ ఆదరించండి

## - కొత్తగూడెంలో ప్లే కార్డ్స్తో ఉద్యోగులు, సిబ్బంది బైక్ర్యాలీ చేపట్టి అవగాహన..
## - అతి తక్కువ ధరకే టారీఫ్ ప్లాన్స్..
## - రాబోయే రోజుల్లో బి.ఎస్.ఎన్.ఎల్కు పూర్వవైభవం..
## - మెరుగైన సేవలు అందిస్తాం..ఎంజీఎం జి.సుభాష్..

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) - భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన భారత్ సంచార నిగం లిమిటెడ్ (బి.ఎస్.ఎన్.ఎల్)ను ఆదరించాలని ఏజీఎం జి.సుభాష్ కోరారు. బుధవారం కొత్తగూడెంలో ఉద్యోగులు, సిబ్బంది ప్లేకార్డ్స్ చేత పట్టుకొని బైక్ ర్యాలీని నిర్వహించి వినియోగదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ కొత్తగూడెం డి.ఈ కార్యాలయం నుంచి సెంట్రల్ పార్క్ వరకు, తిరిగి విద్యానగర్ కాలనీ బైపాస్ రోడ్డు వరకు కొనసాగింది. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏజీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా..దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒక వెలుగు వెలిగి..మొదటిస్థానంలో ఉన్న బి.ఎస్.ఎన్.ఎల్ తిరిగి పూర్వవైభవం సంతరించుకుంటుదని ఆశాభావం వ్యక్తం చేశారు. టెలికాం రంగంలోనే రారాజుగా కొనసాగి.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేట్ రంగానికి ధీటుగా వినియోగదారులకు సేవలు అందిస్తుందన్నారు. ఇటీవల ప్రైవేట్ రంగంలోని వివిధ రకాల నెట్వర్క్ సంస్థలు తమ టారీఫ్ ప్లాన్స్ ను అమాంతం పెంచడంతో వినియోగదారుల చూపులు మరోసారి బి.ఎస్.ఎన్.ఎల్ వైపు వస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ క్రమంలోనే అన్నీ కంపెనీల కష్టమర్ దేవుళ్లను అక్షరించేలా బి.ఎస్.ఎన్.ఎల్ ఆకర్షణ ీయమైన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం ప్రారంభించిందని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇతర కంపెనీలతో పోల్చుకుంటే బి.ఎస్.ఎన్.ఎల్ ట్రారీఫ్ ధర పర్వాలేదనేలా ఉన్నాయని వినియోగదారులు తెలుపుతు న్నారని సంతోషం వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో సిగ్నల్స్, ఇంటర్నెట్ స్పీడ్, సర్వీస్ లు అందుబాటులో ఉండడం వినియోగదారులకు కలిసివచ్చే అంశంగా ఉందని అభిప్రాయాలను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. గత నెలరోజుల నుంచి భద్రాద్రి జిల్లాలో ఫ్రీ సిమ్ మేళా నిర్వహిస్తున్నామని దానికి అపూర్వ స్పందన లబిస్తుందన్నారు. వివిధ నెట్వర్క్ నుండి పోర్ట్ అవుట్ చేసుకొని బి.ఎస్.ఎన్.ఎల్ నెట్వర్క్ లోకి వస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో వినియోగ దారులకు 4జి సిమ్ కార్డును ఉచితంగా అందజేసి వారుకోరుకున్న టారీఫ్ రీఛార్జ్ కే చెల్లిపులు తీసుకుంటున్నామని తెలిపారు. బిఎస్ఎన్ఎల్ సంస్థకు పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా ప్రణాళిక బద్ధంగా, ఉన్నతాధికారుల సూచనలు మేరకు పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎఫ్.టి.టి.హెచ్, ల్యాండ్ ఫోన్ లను ప్రజలకు మరింత చేరువ చేసే పనిలో నిమగ్నమవుతున్నారని తెలిపారు.చౌక ధరలకే తమ మొబైల్ వినియోగ దారులకు 4జి సేవలను అందిస్తుందన్నారు. వినియోగ దారులు ఈ అద్భుత అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.






**- అతి తక్కువ ధరకే టారీఫ్ ప్లాన్స్ :**

బి.ఎస్.ఎన్.ఎల్ లో కేవలం రూ. 108 లకే 28 రోజుల పాటు అన్ లిమిటెడ్ మొబైల్ కాల్స్, ప్రతిరోజూ 1జి.బి డేటా, 100 ఉచిత ఎస్.ఎమ్.ఎస్ వినియోగించుకోవచునని, అదేవిధంగా రూ. 249 లకే 45 రోజుల పాటు అన్ లిమిటెడ్ మొబైల్ కాల్స్, ప్రతిరోజూ 2జిబి డేటా, 100 ఎస్.ఎమ్.ఎస్ ఉచితంగా పొందవచ్చు.మరెన్నో ఆఫర్లు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్డిఓపి బానోత్ సక్రు, ఎస్డిఈ మదన్గోపాల్, షకీల్, గోపి రాజేష్, అజయ్, జెటిఓ లాలునాయక్, అశోక్, రామరాజు, సందీప్, గణేష్, నరేష్, అంకిత్, రమేష్, నీరజ, సైదులు, ఆఫీస్ సూపరింటెండెంట్ శివరాంజీ, జెఈలు నూర్ మహమ్మద్, జైపాల్ రెడ్డి, మాన్ సింగ్, ఆశీర్వాదం, టెక్నీషియన్లు నిరంజన్, రాంకుమార్, నారాయణ, వెంకటేశ్వర్లు, సుజాత, సీత, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగులు రమేష్, శ్రీనివాస్, మజీద్, విక్టర్, డేనియల్, జాన్సన్, ఫ్రాంచైజీస్ మురళి, బాలు, పాషా, యాదగిరి, బాలాజీ, నాగరాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ధర్మాసుపత్రి పై దయ చూపండి మహాప్రభో

-ప్రభుత్వ వైద్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి...
-భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరత..
-వెంటనే వైద్య సిబ్బందిని నియమించాలి...
-సిపిఐ ఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన దీక్ష..

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–
భద్రాచలం ధర్మాస్పత్రి పై దయ చూపండి, ప్రభుత్వ వైద్యాన్ని కాపాడండి, పేదవాడికి ప్రభుత్వ వైద్యం అందకుండా చేస్తున్న కుట్రను తిప్పికొట్టండి అంటు భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఎదుట సీపీఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఒకరోజు నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. నాలుగు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం పట్టణంలో అతిపెద్ద చరిత్ర కలిగి ఉన్న 200 పడకల ఆసుపత్రి పై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వీడాలని హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులు రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే భర్తీ చేయాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమం చేపట్టిన దీక్షకు భద్రాచలం ప్రముఖులు భద్రాద్రి కళాభారతి అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్ నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భద్రాచలం కేంద్రంగా ఉందని, భద్రాద్రి ఏజెన్సీ గిరిజన ప్రాంతాల ప్రజలతో పాటు సతీష్ ఘడ్, ఒరిస్సా ,ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి వైద్యం నిమిత్తం అనేకమంది పేదవారు వస్తారని నిరంతరం అందుబాటులో వైద్యులు ఉండి ఏజెన్సీ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ ప్రజా ఆరోగ్య సమాజం కోసం కృషి చేయాలని, నాలుగు రాష్ట్రాలకు సరిహద్దు కేంద్రంగా ఉన్న ఏజెన్సీ సంజీవని గా పిలవబడే ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు వైద్య సిబ్బంది లేకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనేక గిరిజన ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని, ఖాళీ ఉన్న వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన కోరారు. అనంతరం, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గతంలో కలెక్టర్ ని, ఐటీడీఏ పీవో ని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుని, కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని వినతి పత్రాలు ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పరిస్థితులు స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు కు తెలుసునని, ఆయనే స్వయంగా వచ్చి డెలివరీలు చేసి అసెంబ్లీకి వెళ్ళటం జరిగిందంటేనే ఇక్కడున్న పరిస్థితికి అద్దం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ఈ ప్రాంత శాసన సభ్యులుగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమస్యలపై చర్చించి వైద్య సిబ్బందిని నియమించేలాగా చర్చించే బాధ్యత శాసనసభ్యులు వెంకటరావు పై ఉందని స్పష్టం చేశారు. ఇప్పటికే భద్రాచలం పట్ల గత ప్రభుత్వాలు నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించడం వల్లనే చిన్న గోదావరి వచ్చిన అనేక ప్రాంతాలు గోదావరి ముంపుకు గురవుతున్నాయని స్లూయిసులు దగ్గర లీకేజీలు పూడ్చడంలో గాని మోటర్లు పెట్టడంలో గాని ఇరిగేషన్ సిబ్బంది సరైన చర్యలు తీసుకోకపోవడం వలన 50 అడుగుల గోదావరి వరదకే కొత్త కాలనీ, ఏఎంసి కాలనీలో వరద నీరు ప్రవహిస్తుందని విమర్శించారు. వరద పర్యటనకు వచ్చినటువంటి రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఒక చుక్క కూడా భద్రాచలంలో నీట మునగనివ్వనని చెప్పినందున ఆ దిశగా చర్యలు చేపట్టాలని నర్సారెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా భద్రాచలం పట్ల వివక్షను విడనాడి ఏరియా ఆసుపత్రిలో వైద్యులను నర్సులను ఇతర సిబ్బందిని వెంటనే నియమించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ఇక్కడ పనిచేస్తున్న సానిటేషన్ కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని ఆ వేతనాలను కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. ఆసుపత్రి సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజలను ప్రజాసంఘాలను స్వచ్ఛంద సంఘాలను అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సిపిఎం చేస్తున్న నిరాహార దీక్ష శిబిరానికి లైన్స్ క్లబ్ అధ్యక్షులు రామలింగేశ్వర రావు, సీనియర్ లైన్ మెంబర్ యోగి సూర్యనారాయణ, ఫాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప, ఫాస్ట్ సెక్రెటరీ డి, రాజు తదితరులు సంఘీభావం తెలుపగా సాయంత్రం దీక్ష ను ప్రముఖ సంఘ సేవకులు లయన్ గాదె మాధవరెడ్డి, రోటరీ క్లబ్ కార్యదర్శి విద్యాసాగర్, ట్రెజరర్ శ్రీనివాస్ నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు అధ్యక్షత వహించారు కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట్ రామారావు ,పి సంతోష్, లీలావతి , పట్టణ కమిటీ సభ్యు,డి లక్ష్మి, నాగరాజు, కుంజ శ్రీను ,లక్ష్మణ్ ,ఫిరోజ్, కోరాడ శ్రీను, రత్నం భూపేందర్, రవి,డి రాఘవయ్య, కనక శ్రీ , కుంజా విజయ ,వెంకన్న, ఆది, పోసి ,సక్కుబాయి, సుశీల, లక్ష్మణ్, సరోజినీ ,కాకారమణా, ఎస్కే చోటేమా, అలీమా, గణపతమ్మ, పాల్గొన్నారు.







# ఇల్లందు రైతు సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాల దగ్ధం

ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –
రైతు కు వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్ సవరించాలని డిమాండ్ చేస్తూ జులై 31న కేంద్ర బడ్జెట్ ప్రతులను జిల్లా మండల కేంద్రంలో దగ్ధం చేయాలని స్వయంక్త కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం ఇల్లెందులో ఏఐకేఎస్, ఏఐపీకేఎస్, ఏఐకేఎంఎస్, సిపిఐ, సిపిఎం,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఇల్లందు పాత బస్టాండ్ సెంటర్లో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. 2024–25 సంవత్సరానికి పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయరంగాన్ని పూర్తిగా మోసం చేసేసిందని, వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నదని, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏపూరి బ్రహ్మం, సిపిఎం నాయకులు సయ్యద్ అబ్దుల్ నబీ, ఏఐకెపిఎస్ సంఘం నాయకులు బుర్ర వెంకన్న, ఏఐకేఎంఎస్ నాయకులు బట్టు ప్రసాద్, మోకాళ్ళ రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మొదటి నుంచి కేంద్ర ప్రభుత్వ రైతులపట్ల మోసపూరిత వైఖరినీ ప్రదర్శిస్తూ కార్పొరేట్ వ్యవసాయానికి అనుకూలమైనటువంటి విధానాలు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని,అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా రైతాంగ నిరసన జ్వాలలు చెలరేగుతున్నాయన్నారు. విశ్వనాథం కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, రైతులు పండిం చిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని, భీమా కంపెనీలకు కాకుండా రైతులకు ఉపయోగపడే విధంగా మార్చాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి కూడా ఈ బడ్జెట్లో కోతలు పెట్టారని ఎరువుల సబ్సిడీకి పద్దుకు కూడా కోత విధించిందని రైతాంగానికి ఇచ్చిన హామీలన్నీ కూడా అమలు పరచాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పట్టణ కార్యదర్శి పాయ వెంకటేశ్వర్లు, మల్యాల వెంకటేశ్వర్లు, ఎట్టి నరసింహారావు, రావూరి ఉపేందర్, సత్యనారాయణ కోరి,కల్తీ సీతారాములు,మండల వెంకన్న సంతు ఇతరులు పాల్గొన్నారు.




# ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు యోధుడు లింగన్న

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–
సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్( ప్రజాపంథా) గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో ముత్తాపురం, గుండాల సెంటర్లలో బుధవారం లింగన్న ఐదవ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభలో మాస్ లైన్ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య మాట్లాడుతూ గుండాల మండలం రోళ్లగడ్డ వద్ద 2019 జూలై 31న పోలీసులు లింగన్న దళంపై ఏకపక్ష కాల్పులు జరిపి హత్య చేశారన్నారు.లింగన్న భూమి, భుక్తి, విముక్తి కై పేదలందరినీ ఐక్యం చేసి బలమైనటువంటి ప్రజా ఉద్యమాలు నడిపిన మహా నేత అన్నారు. లింగన్న 1996లో ఆనాటి ఉమ్మడి న్యూ డెమోక్రసీ అనుబంధ పి వై ఎల్ గుండాల మండల కమిటీ సభ్యుడుగా ఆ తర్వాత విప్లవ గ్రూపులతో జరిగిన ఘర్షణల సందర్భంగా1997 లో ఆనాటి అజ్ఞాత దళ కమాండర్ బాటన్న దళ సభ్యుడిగా చేరి, అంచెలంచెలుగా పార్టీ రాష్ట్ర నాయకుడిగా ఎదిగిన గొప్ప నాయకుడని అన్నారు. లింగన్న ఏజెన్సీ పల్లెల్లో ప్రజల మధ్య ఏర్పడే అనేక తగాదాలను పరిష్కరించిన మహా మేధావి అని కొనియాడారు. పోడు భూములకు రక్షణగా, ఖనిజ సంపదకు కాపలాగా, ఆదివాసులకు అండగా, ఆదివాసి యేతర ప్రజలకు దండిగ నిలబడినందుకే ఆనాటి టిఆర్ఎస్ దుర్మార్గపు హత్య చేసిందన్నారు. లింగన్న ఆశించిన అంతరాలు లేని సమాసమాజ స్థాపన కోసం విప్లవకారులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని, అదే లింగన్నకు ఇచ్చే నిజమైన ఘన నివాళి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండల నాయకులు దుగ్గి రియాజ్, ఈసం కృష్ణ, కోడూరి జగన్, గ్రామ నాయకులు మాచర్ల కోటి, పూనెం పాపయ్య, గట్టి సురేష్, దుగ్గి రమేష్ ఎట్టి శ్రీను, కొమరం శ్రీను, పూనెం మోహన్ రావు, పూనెం బాబు, పూనెం ప్రకాష్ రావు, ముక్తి బాబు తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో గిరిజన రైతు మృతి

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–
అనారోగ్యంతో ఓ గిరిజన రైతు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని నడిమిగూడెం గ్రామ పంచాయతీ, జాకారం గ్రామానికి చెందిన పాయం నారాయణ (30)గత రెండు నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మంచాన పడి స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చికిత్స పొందిన ఫలితం దక్కలేదని మెరుగైన వైద్యం కొరకు వెళ్లలేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతు తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. మృతునికి భార్య శోభరాణి, కుమార్తె తేజశ్రీ, కుమారుడు ధనుష్ ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కు చనిపోవడంతో ఆ గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి. తక్షణమే ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆర్థిక సహాయంతో ఆదుకోవాలని ప్రజలు కోరారు.



# పాముకాటుతో మహిళ మృతి

టేకులపల్లి, సూర్య(మేజర్‌న్యూస్) –



మండలం లోని సంపత్ నగర్ గ్రామంలో పాముకాటుతో మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. కుటుంబీకుల కథనం ప్రకారం.మండలంలోని సంపత్ నగర్ గ్రామానికి చెందిన మలికంటి అమృతమ్మ( 51) మంగళవారం రాత్రి సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాము కాటు వేసి వెళ్లిందని, గమనించిన కుటుంబ సభ్యులు టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలకు వాహనములో తరలించారు. పాముకాటుకు సంబంధించిన ఇంజక్షన్లు లేకపోవడంతో ,అక్కడి నుండి కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్త వెంకన్న తో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. మండలంలోని సులానగర్ ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో సమయానికి పాముకాటుకు సంబంధించిన ఇంజక్షన్లు లేకపోవడంతోనే, కొత్తగూడెం వెళ్లే వరకు సమయము వృధా అయిపోయిందని, సులా నగర్ ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో ఇంజక్షన్లు ఉన్నట్లయితే మృతి చెందేది కాదని కుటుంబీకులు రోధిస్తూ తెలిపారు.

# జడ్పీ చైర్మన్ కంచర్లను సన్మానించిన జడ్పిటిసి పైడి

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –



జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్‌ను జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మండల అభి వృద్ధి అధికారి రవీంద్రారెడ్డిలు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలోనే అశ్వరావుపేట ఎంపీడీవో పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొనేం దుకు వెళుతున్న జడ్పీ చైర్మన్ చంద్రశేఖరరావు జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు కోరిక మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాల యాన్ని సందర్శించి జడ్పిటిసి పైడి, ఎంపీడీవో రవీందర్ రెడ్డితో కాసేపు ముచ్చటించారు. మండల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిం చారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి, అన్నపురెడ్డిపల్లి ఎంపీడీవో మహాలక్ష్మి, బూర్గంపహాడ్ ఎంపీడీవో జమలారెడ్డి, మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావులున్నారు..

## పాదం మోహన్రావుకు నివాళులర్పించిన న్యూడెమోక్రసీ నాయకులు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు మండలం రొంపేడు గ్రామానికి చెందిన సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ గ్రామ నాయకులు పాదం మోహన్ రావు మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు,కొక్కు సారంగపాణి, మాజీ సర్పంచ్ అజ్మీర శంకర్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు తొగర సామెల్ పాదం మోహన్రావు భౌతిక కాయం పై ఎర్రజెండాను కప్పి, పూల దండలవేసి నివాళులర్పించారు. మోహన్ రావు మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. నివాళు లర్పించిన వారిలో ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి.మోహన్ రావు, పార్టీ గ్రామ నాయకులు ఏంపెల్లి వెంకటేశ్వర్లు, పులియాల అప్పయ్య, కొండ రమేష్, నాగేష్ తదితరులు ఉన్నారు.

# యాచకులకు ఆహార పొట్లాలు పంపిణీ

–ఆకలి తీర్చిన సీనియర్ పాత్రికేయులు భూక్యా రంజిత్ నాయక్..

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–



భద్రాచలం పట్టణ కేంద్రంలో చేతన్ మీ సేవా నిర్వాహకులు సీనియర్ పాత్రికేయులు భూక్యా రంజిత్ నాయక్ తమ జన్మదిన వేడుకలను మిత్రులు భద్రాచలం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం రంజిత్ నాయక్ తమ పుట్టినరోజు సందర్భంగా ఆయన తమ మిత్ర బృందం తో కలిసి యాచకులకు ఆహార పొట్లాలను గిరిజన, మహిళా సంఘం, నాయకులు పూనెం కృష్ణ, సీతామహాలక్ష్మీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భద్రాచల పట్టణంలో చేతన్ మీ సేవా కేంద్రం ద్వారా పట్టణ ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించే భూక్య రంజిత్ నాయక్ పరోపకారంలోను ముందుండటం అభినందనీయమని వారు కొనియాడారు. విపత్కర పరిస్థితులలో ఉన్న పలువురికి ఆయన ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని కష్టాల్లో ఉన్నవారి దగ్గరకు వెళ్లి నేనున్నాను అని అభయమిచ్చి వారికి చేయూతను అందించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు.కష్టాల్లో ఉన్న ఎదుటివారి కోసం చలించడం అందరికీ సాధ్యం కాదని సేవా గుణం కలిగిన కొందరికి మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. ఈ క్రమంలో భూక్య రంజిత్ నాయక్ మాట్లాడుతూ, కోటి విద్యలు కూటి కొరకే అని, ఎంత గొప్ప ఉద్యోగం, వ్యాపారం చేసిన మనిషి ఆకలి తీర్చుకోవడానికి పని చేస్తుంటాడని, కొండలు గుట్టలు కాలినప్పుడు ఎగిసిపడే మంటలు ప్రపంచంలో ఉన్న మనుషులకు కనిపిస్తాయని, మనిషి ఆకలి మాత్రం ఎవరికి కనిపించదని, మనిషి ఆకలి అనేది ఎటువంటి పరిస్థితుల కైనా దారితీస్తుందని కనుక అనాథలను, గరీబులను, ఆకలితో బాధపడే వారిని గుర్తించి ఆహారము అందించి వారి ఆకలి తీర్చిస్తే మనకు దేవుడు సమృద్ధిని కలగ చేస్తాడని అన్నారు. నిరుపేదలను, కష్టాల్లో ఉన్న వాళ్ళను, ఆహారము లేక బాధపడే వారిని చూసినప్పుడు నాకు చాల బాధ కలుగుతుందని మనకు ఉన్న దానిలో కొంత కష్టాల్లో ఉన్న ఎదుటి వారికి సహాయం చేసినప్పుడు చెప్పలేనంత సంతృప్తిని పొందుతామని, కనుక ప్రతి ఒక్కరు కూడా తమ పుట్టినరోజు వేడుకలు, ఫంక్షన్స్ జరుపుకున్నప్పుడు యాచకులకు నిరుపేదలకు గుర్తుంచుకొని సహాయం అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గురజాల వెంకటేశ్వర్లు, రంజిత్ నాయక్, ఆసన్ మిథేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ జరిపిన సంత టెండర్లు రద్దు చేయాలి

**– నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి**

**– అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) –



ప్రభుత్వ కాంట్రాక్టు పనుల కేటాయింపులో రూ.5,00,000 దాటిన పనులకు ఇ- ప్రొక్యూర్ మెంట్ ద్వారా టెండర్ నిర్వహించాలనే నిభందన వున్నప్పటికీ వారంతపు సంత టెండర్ ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారని అఖిలపక్ష నాయకులు బుధవారం కలెక్టర్ జితేష్.వి.పాటిల్ కు బుదవారం పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జే.బాలశౌరి, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, సేవ్‌కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ మాట్లాడుతూ రూ.5,00,000 దాటిన ప్రభుత్వ కాంట్రాక్టు పనులు ఇ- ప్రొక్యూర్ మెంట్ ద్వారా నిర్వహించాలనే నిబందన ఉన్నప్పటికీ వారాంతపు సంత టెండర్ అప్ సెట్ ప్రైజ్ 34,46,099 ఉండగా ఏ విధమైన టెండర్ నోటిఫికేషన్ పత్రికా ప్రకటన ఇవ్వకుండా నిర్వహించారన్నారు. అదేవిధంగా దినసరి మార్కెట్ టెండర్ నిర్వహించడం జరిగిందని, మాంసం వ్యర్థాల తరలింపు ప్రక్రియ కూడా టెండర్ నిర్వహించకుండా గతంలో టెండర్ ఉన్నవారికే సంవత్సరం కాలం పొడిగించడం జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ పేరుతో కేవలం 2,00,079 కు కొనసాగించడం మూలంగా కొత్తగూడెం మున్సిపాలిటీకి గతంలో ఎన్నడూ లేని విధంగా నష్టం వాటిల్లుతుందని దీనిపై విచారణ జరిపించి టెండర్‌లు రద్దు చేయాలని కోరారు. అదే విధంగా మున్సిపాల్టీ వారు నిర్దేశించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్న కాంట్రాక్టర్‌పై, వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సిండికేట్ రాజకీయాలు నడుపుతూ కొత్తగూడెం మున్సిపాలిటీకి సుమారు రూ.80 లక్షలకు గండి పడేలా చేసిన రాజకీయ నాయకుల వ్యవహారం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సాధిక్‌పాషా, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, మురళి, పాల్గొన్నారు.

# తపాలా శాఖ ద్వారా తక్కువ ప్రీమియం అధిక బోనస్ పొందవచ్చు

## –పోస్టల్ ఇన్స్పెక్టర్ బి రమేష్

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –




భారతప్రభుత్వం తపాలా శాఖ పాల్వంచ సబ్ డివిజన్ కు చెందిన భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్, సీల్ క్యాంపస్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో డిసిడిపి ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా పోస్ట్ ఆఫీస్ లో లభిస్తున్న అన్ని రకాల పిఒఎస్ బి ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ సేవల గురించి పోస్టల్ ఇన్స్పెక్టర్ బి రమేష్ నాయక్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో తపాలా శాఖ గ్రామ ప్రజల కోసం గ్రామీణ, చిన్న మొత్తాల పొదుపు, సేవింగ్ అకౌంట్, పిపిఎఫ్, టీడీ, ఎస్‌సి ఎస్ఎస్ , ఎం ఎస్ ఎ సి, రింకరింగ్‌తో అధిక వడ్డీ అకౌంట్, గ్రామీణ తపాలా జీవిత భీమా, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రొఫెషనల్ డిగ్రీ ఉన్న వారు తపాలా జీవిత భీమా పథకం పొందవచ్చు అని చెప్పారు. తక్కువ ప్రీమియం అధిక బోనస్ పొందవచ్చు అని తెలిపారు. ఐపిపిబి ద్వారా జనరల్ ఇన్సూరెన్స్ సంవత్సరానికి రూ.520 ప్రీమియం తో రూ10 లక్షల భీమా, రూ.755 తో 15లక్షల భీమా పొందవచ్చు అని తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి తపాలా కార్యాలయాలలో ఈ పథకాలు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీల్ క్యాంపస్ ఎస్ పి ఎం బి .రమేష్ , భద్రాద్రి కలెక్టరేట్ ఎస్‌పిఎం మాచర్ల రమేష్ , ఎంఓలు శేషు, సత్యనారాయణ, సంజీవ్ రావు, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ ఐఎన్ టియూసి ,ఎన్ఎండిసి ప్రెసిడెంట్ బాలు నాయక్,ఎన్ఎండిసి మేనేజర్ సీల్ యూనిట్ శ్రీధర్ జలీల్, పోస్టల్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# లింగన్న ఆశయాలకై పోరాడుదాం

## – న్యూడెమొక్రసీ నేతలు ఆవునూరి మధు, బండారి ఐలయ్య






**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) –**

సిపిఐ ఎంఎల్ (న్యూడెమొక్రసీ) రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యదర్శి పుణెం లింగన్న ఆశయాలకై పోరాడుదామని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య పిలుపునిచ్చారు. బుధవారం గుండాల మండలంలోని రోళ్లగడ్డ స్థూపం వద్ద లింగన్న 5 వర్ధంతి సభ కోరం సీతారాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగన్న నూనూగు మీసాల వయసులో బాటన్నా, కొండన్న పోరాటాల వెలుగులో భూమి, భుక్తి, విముక్తి కొరకు ప్రతిఘటన పోరాటాన్ని ఎంచుకొని ముందుకు సాగాడని ఆ క్రమంలోనే ప్రజలను చైతన్యం చేస్తూ పోడు భూముల కోసం పోరాడి సాధించి పెట్టాడన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి గిరిజనులు వెనుకబడినటువంటి ప్రజలను ఐక్యం చేసి వారికి రాజకీయ చైతన్యాన్ని నేర్పారనీ విద్య, వైద్యం, విద్యుత్ సౌకర్యాలను కల్పించడంలో తన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆదివాసీలను అడవుల నుంచి వెళ్లగొట్టి కార్పొరేషన్లకు తాకట్టు పెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యం కుమ్మక్కై చేసిన కుట్రలో భాగంగా కామ్రేడ్ లింగన్న తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోయాడన్నారు. గుండాల మండలంలో ఖనిజ సంపదపై కన్నేసిన కార్పొరేట్ శక్తులు ఆదివాసుల పక్షాన ఉండి పోరాడుతున్న లింగాన్నను ఎలాగైనా హత మార్చాలని రోళ్లగడ్డ వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పట్టుకొని చిత్రహింసలకు గురిచేసి కాల్చి చంపారన్నారు. లింగన్న ప్రజలకు పంచిన పోడు భూములు కాపాడడంలో ప్రధాన పాత్ర పోషించాడని ప్రతిఘటన పోరాట పటిమ తో చంద్ర పుల్లారెడ్డి సిద్ధాంత వెలుగులో ప్రజల్ని చైతన్యం చేసి ప్రభుత్వం ఫారెస్ట్ దౌర్జన్యాలను తిప్పి కొట్టారని వారన్నారు. లింగన్న స్థూపం సొంత స్థలంలో కట్టుకున్న ఈ రాజ్యం కుట్రపన్ని రాత్రికి రాత్రి కూల్చివేసిందని అంటే లింగన్న ఆశయం ఎంత గొప్పదో ఒకసారి మనం గుర్తు చేసుకోవాలన్నారు. లింగన్న ఆశయాల కోసం లింగన్న ఎంచుకున్న సిద్ధాంతం కోసం పోరాడాలని అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.స్థూప నిర్మాణం కోసం అందరు కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమం ముందుగా ప్రదర్శన నిర్వహించి గ్రామంలో జెండాను సీనియర్ నాయకుడు నరసన్న ఎగరవేయగా స్తూపం వద్ద పూనెం పొట్టెన్న జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఆదివాసి ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ఆరేం నరేష్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి, రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్షిక రవి, అరుణోదయ రాష్ట్ర నాయకులు చిరంజీవి, ప్రసంగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమొక్రసీ డివిజన్ మండల నాయకులు మంగన్న,గడ్డం లాలయ్య, లాలు, పెంటన్న, యాసారపు వెంకన్న, బుఖ్య వెంకన్న, పాయం ఎల్లన్న, ఇసం కృష్ణన్న, ఇసం సుధాకర్, వాగబోయిన బుచ్చయ్య, అరెంసాగర్, పూణెం నరసయ్య, బాల్యకిరణ్, శేఖర్, వీరస్వామి, ఆజ్గర్, లాజర్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాల అమలుకై ప్రదర్శనలు, ధర్నాలు

## – నేడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట జరిగే ప్రదర్శనలు, ధర్నాలు జయప్రదం చేయండి

## – ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు జాటోత్ కృష్ణ




**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –**

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాల అమలుకై గురువారం తహాసిల్దారు ఆఫీసులు, ఆగష్టు 8న కలెక్టరేట్స్ ముందు జరిగే ప్రదర్శనలు, ధర్నాలు జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారన్నారు. తాము వృద్దులవుతూ, తమ పిల్లలు పెరిగి పెద్దవాళ్ళయి, పెండ్లిలయ్యి వేరుపడి ఇరుకుగా బతుకుతున్న పేద జీవులు వీటి కోసం అలమటిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఊరించి, ఉబ్బించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఎందుకూ పనికిరాకుండా పోయాయనీ, ఎవరో ఒకరిద్దరికే అవి లభించాయని, అలానే కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు లేక సంవత్సరాల కాలమైందన్నారు. కెసీఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ పాలన వచ్చిందని, కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసిందని, ఆరు గ్యారంటీలు, ఇంకా ఎన్నో హామీలు మానిఫెస్టోలో ప్రకటించారని కృష్ణ అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు పూర్తి కావస్తున్నదని, ఇచ్చిన వాగ్దానాల అమలులో తాత్సారం కనిపిస్తున్నదని ఆయన ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్నీ, గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలనూ ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ప్రభుత్వ వాగ్ధానం ప్రకారం పెన్షన్లు ఇవ్వాలని, రైతాంగ రుణాలను రద్దు చేయాలని, కొత్త రుణాలు ఇవ్వాలని, పంటల భీమా పథకం జూలై, ఆగస్టు నెలల్లోనే అమలు చేయాలని, వాస్తవ సాగుదారుల ందరికీ రైతు భరోసా అంద జేయాలని, 20 ఎకరాల లోపు వున్న వారిని ఎంపిక చేసి 10 ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని, కౌలు రైతుల గుర్తింపునకు నిర్ధిష్ట చర్యలు చేపట్టాలని, ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12 వేల రూ?ల జీవన భృతిని వెంటనే అమలు చేయాలని, జీవన వ్యయానికి అనుగుణంగా పెంచాలని, భవన నిర్మాణ కార్మికులకూ, ఇతర అసంఘటిత, కాంట్రాక్టు కార్మికులకూ సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాలని, స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, పోడు సాగుదారులందరికీ పట్టాలనూ, సాగు హక్కులనూ కల్పించాలని, రైతుల, వ్యవసాయ కార్మికుల, విద్యార్థుల, యువజనుల, మహిళల తదితర అన్ని వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్, కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు కార్యక్రమాల్లో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, డివిజన్ నాయకులు గుగులోత్ రామచందర్, పెద్ద బోయిన సతీష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లింగన్న కు విప్లవ జోహార్లు అర్పించిన ప్రజాపంథా మాస్ లైన్ నేతలు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–**

లింగన్న జీవితమంతా పేదల కోసమే రంగరి ంచాడని, నూతన ప్రజా స్వామిక విప్లవం సాధన వెలుగులో ప్రయాణం చేసి పోలీసు బూటకపు ఎన్కౌంటర్లో అమరుడై ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, నాయిని రాజు అన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చంద్ర కృష్ణమూర్తి భవన్ లో లింగన్న ఐదవ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాలలో కార్పొరేట్ శక్తుల ప్రభావాన్ని వ్యతిరేకిస్తూ పోడు భూముల పట్టాల కోసం నిరంతరం అడవి గ్రామాలలో ఉన్న ఆదివాసి, గిరిజన ఇతర వర్గాలకు చెందిన ప్రజలను ఏకం చేసి పోరాటాల వైపు మళ్ళించాడని ఈ క్రమంలోనే ప్రభుత్వానికి కంటిలోనలుసుగా మారాడని ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం, పోలీసులు కుట్ర పన్ని లింగన్నను పట్టుకొని చిత్రహింసల గురిచేసి కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. లింగన్న మరణాన్ని చూసి ఆవేదనకు గురైన ప్రజల ను వందలాది మంది పై తప్పుడు కేసులు బనాయించి జైల్లో నిర్బంధి ంచారని, ఈనాటికి లింగన్న స్థూప నిర్మాణానికి ప్రభుత్వాలు అడ్డుకుం టున్నాయని తెలిపారు. లింగన్న బాటన్న, కొండన్నల నేతృత్వంలో ఎదిగి వచ్చిన మంచి ఆదివాసీ నాయకుడని, ఏజెన్సీ గ్రామాలలో బాటన్న స్ఫూర్తితో విద్య వైద్యం సౌకర్యాల కోసం అలుపెరగని పోరాటాలు చేసి ఆదివాసీలకు అండగా నిలబడ్డాడని లింగన్న చూపిన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం అడుగులు వేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, యదలపల్లి సావిత్రి, రేసు సుభాష్ చంద్రబోస్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఎ.కిరణ్ కొమరారం మాజీ సర్పంచ్ ముత్తక్క ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా అధ్యక్షులు,పాయం, వెంకన్న, పీవైఎల్ నాయకులు ఇస్లావత్ కోటేష్ పాల్గొన్నారు.

# ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసిలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో ఉద్యోగులు సుబ్బారెడ్డి (ఈపి ఆపరేటర్) వెంకటేశ్వర్లు (అసిస్టెంట్ ఫోర్ మెన్) 36 సం.లుగా సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్బంగా రిటైర్డ్ ఉద్యోగులను ఐ.ఎన్.టి.యు.సి జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాలలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సుదీర్ఘ పదవి కాలం పూర్తి చేసి రిటైర్డ్ అవుతున్న సందర్భంగా వారికి అష్ట ఐశ్వర్యాలు కలగాలని, ఆరోగ్యంతో ఎల్లవేళలా కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పిఓ ప్రహ్లాద్, దుర్గప్రసాద్, లక్ష్మణమూర్తి, దేవదాస్, ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు తీగల క్రాంతికుమార్, నాగప్రకాష్, రామారావు (ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ ఓసి), బాలాజీ (పిట్ సెక్రటరీ కిష్టారం ఓసి), నాగేశ్వరరావు (పిట్ సెక్రటరీ జె.వి.ఆర్ సి.హెచ్.పి), కుమార్ (ఫిట్ సెక్రటరీ సివిల్ డిపార్ట్మెంట్), సీనియర్ నాయకులు చెన్నకేశవరావు, కాసర్ల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, విప్లవరెడ్డి, మల్లారపు కొమురయ్య , వసంత్, భరత్, నరసింహులు, రామచందర్, కుమార్, ఐవీ.రెడ్డి, లింగమూర్తి, ఏవి. రావు, సురేష్, లింగమూర్తి, కట్ట కృష్ణ, చంద్రశేఖర్, కలవల శ్రీనివాస్, సతీష్, రఫీ, కిషన్ రావు, కొమరయ్య, రత్నాకర్, లీలా మనోహర్, నరేందర్, కుమార్, యాకుబ్ షరీఫ్, కోటేశ్వరరావు, కేతినేని శ్రీను, రాము, శ్రీనివాస్, బాలకృష్ణ, సత్యనారాయణ, కుమార్, రాజు, రవిశంకర్, రషీద్, సీతారాం, రామచందర్, మున్వర్ ఖాన్, ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఖాదర్ బాబును పరామర్శించిన సిపిఎం నేతలు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)- విద్యార్థి దశ నుండి సిపిఎం నాయకుడిగా పనిచేసిన రిటైర్డ్ సింగరేణి కార్మికుడు ఖాదర్ బాబు పక్షవాతానికి గురి కావడంతో విషయం తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ, తాళ్లూ రు కృష్ణ, మన్యం మోహన్ రావులు ఖమ్మంలోని జాగృతి ఆస్పత్రికి వెళ్లి ఖాదర్ బాబును పరామర్శించారు. ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఇల్లందు జగదాంబ సెంటర్లో బైక్ యాక్సిడెంట్ గురై ఖమ్మం జాగృతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవిమల ఫోటోగ్రాఫర్ దాస్యం ప్రవీణ్ కుమార్‌ను సిపిఎం నేతలు పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## జిల్లా సదస్సును జయప్రదం చేయండి



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - ఈ నెల 9న జిల్లా కేంద్రంలో జరిగే సేవాలాల్ సేన సదస్సును జయప్రదం చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ బాణోత్ హుస్సేన్ నాయక్ ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన జిల్లా సదస్సు కరపత్రాలను కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ బానోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడారు. ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా కేంద్రంలో జిల్లాస్థాయి సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా కన్వీనర్ హరి నాయక్, కోకన్వీనర్ శివనాయక్, రైతు సేన కన్వీనర్ రాందాస్ నాయక్, కృష్ణ నాయక్, జరపల లచ్చునాయక్, రామునాయక్, వంశీనాయక్, టేకులపల్లి మండల అధ్యక్షుడు భూక్య దేవ్ సింగ్ నాయక్ , ప్రధాన కార్యదర్శి రాజునాయక్, మల్సూర్ నాయక్, బాలకృష్ణనాయక్, సాయినాయక్, విజయ్ నాయక్, ఇస్తారినాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ



సుజాతనగర్, సూర్య (మేజర్‌న్యూస్) - రెండో విడతగా లక్షన్నరలోపు బ్యాంకులో రుణ మున్న రైతులకు బుధవారం రైతు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సుజాతనగర్ మండలంలోని చిన్నాతండాలో రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు రైతులతో కలిసి వరి నాట్లు వేసి, దుక్కు దున్ని రైతులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాన్ని పూర్తిగా దివాలా తీసినప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. గత పదేళ్లుగా టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అనేకసార్లు రుణమాఫీ మాట ఇచ్చి మాట తప్పిందని గుర్తుచేశారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులకి కాంగ్రెస్ పార్టీని విమర్శించే కనీసం నైతికహక్కు లేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కటొక్కటిగా నెరవేరుస్తున్నటువంటి రేవంత్‌రెడ్డికి ముఖ్యంగా ఖమ్మం జిల్లా చెందినటువంటి ముగ్గురు మంత్రులకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం మోహన్ రావు, అజ్మీర అమ్ము, మాజీ సర్పంచ్ భూక్యా బద్రు, జమ్ముల లక్ష్మయ్య, అజ్మీర శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు వారికి గనుల కేటాయింపుల్లో ఆటంకాల తొలగింపు

## - కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను వ్యతిరేకించండి, -సిఐటియు




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - కోయగూడెం ఓసి3, సత్తుపల్లి ఓసి 3 బ్లాకులను ప్రైవేటు వారికి కేటాయించడానికి ఆటంకాలను తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం సవరణ చేయడాన్ని వ్యతిరేకించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆటంకాల తొలగింపు సవరణ చేయడంతో సత్తుపల్లి బ్లాక్ అవంతిక కంపెనీకి ఆక్షన్ లో వచ్చింది. కానీ ప్రారంభించడానికి ఉన్న ఆటంకం ఓబి పోయటానికి స్థలం లేక ఇన్ని రోజులు పనులు నిలిచిపోయాయని, ప్రక్కనే ఉన్న సింగరేణి యాజమాన్యం యొక్క భూమి ప్రైవేటు వారికి ఇస్తే తప్ప ఓసి 3 నడిపే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఓబి పోయడానికి సరైన స్థలం లేనందున ఆ బ్లాకును సింగరేణికి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరిందని పేర్కొన్నారు. కోయగూడెం ఓసి 3 బ్లాక్ 1/70 యాక్ట్‌లో ఉండటం వల్ల ఆ బ్లాకు తీయడానికి కూడా అరబిందో ఫార్మా కంపెనీ ప్రైవేటు వారికి ఆటంకంగా ఏర్పడిందని, ఈ రెండు బ్లాకులు సింగరేణికి వస్తాయని సింగరేణి యాజమాన్యం కూడా కేంద్ర ప్రభుత్వానికి పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకుందని పేర్కొన్నారు. ఆ రెండు బ్లాకులపై ఆటంకాల రీత్యా సింగరేణికి వస్తాయని సిఐటియుగా మేము ఇప్పటివరకు భావిం చామని, మిగతా వారం దరూ భావిస్తున్న నేపథ్యంలో ఆ ఉన్న ఆటంకాలను బిజెపి ప్రభుత్వం పార్లమె ంటులో చట్ట సవరణ ద్వారా జులై 29న జీవో జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. తెలంగాణలో ఉన్న అతిపెద్ద పరిశ్రమ యైన సింగరేణి పట్ల దుర్మార్గంగా బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటాన్ని సిఐటియు తీవ్రంగా దుయ్యబట్టారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఇట్లాంటి ప్రమాదకరమైన చర్యను వ్యతిరేకించాలని కోరారు. సింగరేణికి గుదిబండగా మారిన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకునే వరకు అన్ని పార్టీలను అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి ఈ ప్రమాదాన్ని నివారించేందుకు ఐక్య పోరాటానికి సిద్ధం కావాలన్నారు. తెలంగాణలో ఉన్న బిజెపి నాయకులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి సింగరేణికి రాబోయే ప్రమాదాన్ని గుర్తించి, నివారణకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని తెలిపారు.

# వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులుగా కృష్ణయ్య

## -గ్రామస్తుల సమక్షంలో అధ్యక్ష బాధ్యతల స్వీకరణ

జూలూరుపాడు, సూర్య, ( మేజర్ న్యూస్ )- మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సహిత సంతాన వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులుగా కాకర్ల గ్రామానికి చెందిన చేరుకుమల్లి కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో బుధవారం గ్రామస్తుల సమక్షంలో చెరుకుమల్లి కృష్ణయ్య అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. గతంలో వేణుగోపాల స్వామి ఆలయం శిథిలావస్థకు చేరగా పురాతన ఆలయ స్థానంలో నూతన ఆలయ నిర్మాణానికి భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, చేరుకుమల్లి కృష్ణయ్య, ఢిల్లీ వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధ చూపి నూతన ఆలయ అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందించారు. నూతన ఆలయ నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, పరిసర ప్రాంత ప్రజల సహాయ సహకారాలతో నూతన ఆలయ నిర్మాణానికి కృషి చేసి తోడ్పాటునందించారు. సంతాన వేణుగోపాలస్వామి ఆలయ నిర్మాణం కొరకు దేవాదాయ శాఖ నిధులు, దాతల నుంచి సేకరించిన రూ 1 కోటి నిధులతో సంతాన వేణుగోపాల స్వామి దేవాలయ నిర్మాణ పనులను కృష్ణయ్య, నరసింహారావు, వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. వివిధ రంగాల్లో స్థిరపడిన కాకర్ల గ్రామానికి చెందిన ఈ ముగ్గురు వ్యక్తులను ,గ్రామ పెద్దలు పరస్పర అంగీకారంతో ఆరు నెలలకు ఒక్కరు చొప్పున సంతాన వేణుగోపాల స్వామి ఆలయానికి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టాలని నిర్ణయించారు. గత ఆరు నెలలుగా బాధ్యతలు చేపట్టిన అల్లాడి నరసింహారావు పదవీకాలం నేటితో పూర్తి కావడంతో నూతన అధ్యక్షులుగా చెరుకుమల్లి కృష్ణయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ అవసరార్థం కళ్యాణ మండపం, భోజనశాల నిర్మాణ పనులను త్వరలో చేపడతామని,ఇందు కొరకు గ్రామస్తులు, మండల ప్రజలు,ప్రజా ప్రతినిధులు, భక్తుల సహాయం కోరి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ అధ్యక్షులు చీమలపాటి భిక్షం, పూర్వ చైర్మన్ అల్లాడి నరసింహారావు, కాకర్ల ఎంపిటిసి పొన్నెకంటి సతీష్, ఢిల్లీ వెంకటేశ్వరరావు, నూతన చైర్మన్ చేరుకుమల్లి కృష్ణయ్య కు గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కంపసాటి రామయ్య, చారుగుండ్ల జగన్నాధం, మిరియాల రమేష్, చేరుకుమల్లి నవీన్, పాతర్లపాటి వెంకయ్య, రాచబంటి వెంకట నర్సయ్య, సుబ్బని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి అధికారి శేషు కుమార్‌కు ఘనంగా ఆత్మీయ సన్మానం

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందనున్న యన్.శేషు కుమార్ జూనియర్ ఇంజనీర్(సివిల్) కు ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ ఆధ్వర్యంలో అధికారులు, ఉద్యోగులు శాలువా, పుష్ప గుచ్ఛం, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా జాన్ ఆనంద్ మాట్లాడుతూ శేషు కుమార్ సింగరేణి సంస్థ నందు గత 42 సంవత్సరాలు గా పని చేస్తూ అందరి మన్ననలు పొందారని, ఇల్లందు ఏరియా సివిల్ విభాగంలో 34 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగి ఉన్నారని, నేడు పదవి విరమణ పొందారని, వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య, ఎ.జియం(ఐఇ) గిరిధర్ రావు,ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం(పర్సనల్)జి.వి మోహన్ రావు, డీజీఎం సివిల్ రవికుమార్ ఇతర అధికారులు ధనుంజయ రెడ్డి, దిలీప్ కుమార్, యూసఫ్, మధు బాబు, నాగేశ్వరరావు, సతీష్ గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి లచ్చిరం, ప్రాతినిధ్య సంఘం పిట్ కార్యదర్శి యాదగిరి ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలంలో పాల్గొనాలి

## -బిఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్





కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలంలో పాల్గొనాలని, శ్రావణపల్లి బొగ్గు గని వేలం ద్వారా తీసుకుంటేనే లాభమని ఏబికేఎంఎస్, బిఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ పేర్కొన్నారు. బుధ వారం భారతీయ మజ్దూర్ సంఘ్ 70వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్ సి ఎం కే ఎస్ కొత్తగూడెం ఏరియా సిఎస్‌పిలో ఏరియా ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాధవ నాయక్ పాల్గొని బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం గురించి తెలిపారు. ఈ సంధర్భంగా సింగరేణి సంస్థ మనుగడ గురించి మాధవ నాయక్ మాట్లాడుతూ కొన్ని వామపక్ష సంఘాలు రాజకీయ స్వార్థంతో కార్మికులను తప్పుదోవ పట్టించే కార్యక్రమం చేస్తున్నాయని తెలిపారు. సింగరేణి సంస్థ బొగ్గు గనుల వేలంలో పాల్గొని తద్వారా బొగ్గు గనులు తీసుకుంటేనే సంస్థకు అధిక లాభంగా ఉంటుందని, సింగరేణి బొగ్గు గనులను వేలం ద్వారా కేవలం నాలుగు శాతానికే పొందవచ్చునని తెలిపారు. అదే వేలం లేకుండా రిజర్వేషన్ ద్వారా తీసుకుంటే 14% రాయల్టీ టాక్స్ రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాలని తెలియజేసారు. ఈ విషయాన్ని 2024 జులై 12న సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాలతో మీటింగ్ పెట్టి సింగరేణి సంస్థ ఆర్థిక, కార్మికుల (మ్యాన్ పవర్), బొగ్గు గనుల ప్రస్తుత పరిస్థితి వాటి మనుగడ, మన గనుల వేలం ద్వారా పొందితే లాభాల గురించి సంపూర్ణ అవగాహన కల్పించమన్నారు. కాని వామపక్ష కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలతో కలిసి బొగ్గు గనులు వేలంలో కాకుండా మా గనులు మాకు ఇవ్వాలని హేతుబద్ధతలేని వాదనతో, చట్ట విరుద్ధంగా కార్మికులను తప్పుదోవ పట్టిస్తూ, రాజకీయ స్వార్థం తో సింగరేణి సంస్థకు, కార్మికులకు నష్టం జరిగే విధంగా యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తూ రాజకీయ లబ్ధి కోసం సింగరేణి మనుగడ ను తాకట్టుపెట్టడం శోచనీయమని పేర్కొన్నారు. ముందు నుండి బిఎంఎస్ సింగరేణి బొగ్గు గనులు వేలం ద్వారా తీసుకోవాలని కార్మికులను చైతన్యపరుచుతుండన్నారు. సింగోణి యజమాన్యం రాజకీయ లబ్ధి కోసం జరిగే ఒత్తిడికి లోనుకాకుండా, సంస్థ మనుగడ, కార్మికుల భవిష్యత్తు కోసం 2021అక్టోబర్ 21న చేసిన బోర్డు నిర్ణయం ప్రకారంగా వేలంపాటలో పాల్గొన్నాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్ సి, ఎస్ టి సంఘం ప్రధాన కార్యదర్శి, అంతోటి నాగేశ్వర రావు, ఎస్సిఎంకేఎస్ నాయకులు సంగెం చందర్, వి. యస్. మూర్తి, సింగారి శ్రీనివాస్ రావు, కుమారస్వామి, మల్లయ్య, కొలువురు శ్రీనివాసు, రమేష్, కిషన్, వెంకటేశ్వర్లు మహిళా కార్మికులు వెంకటేశ్వరి, విమలమ్మ ,లక్ష్మీ, లత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద భరింతంగా మారిన యాంగిలర్...

-ఎప్పుడు ఎవరి మీద పడుతుందో అన్న భయం.

-ప్రాణాలను అరచేతిలో పెట్టుకుంటున్న పెనుబల్లి, పాతకొత్తగూడెం ప్రజలు

-మరమ్మతులకు నోచుకోని బీటలు వారిన రోడ్లు, -నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ అధికారులు





కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- ప్రమాద భరింతంగా మారిన యాంగిలర్.. భారీ వాహనాలను నిలువరించడానికి మున్సిపల్ అధికారులు గతంలో పాత కొత్తగూడెం, పెనుబెల్లి రహదారిలో యాంగిలర్ ని ఏర్పాటు చేసారు. అతి తక్కువ కాలంలోనే అది శిదిలావస్తకి వచ్చింది. ఎప్పుడు ఎవరి మీద పడుతుందో అన్న భయంతో పాత కొత్తగూడెం, పెనుబెల్లి ప్రాంత ప్రజలు ప్రయాణం చేయవలసి వస్తుంది. రోజు వందల సంఖ్యలో వాహనాలు రవాణా జరుగుతున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుక ంటు ఇబ్బంది పడుతున్నారని వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దినికి తోడు భారీ వాహనాల రాకపోకలు ఆగిపోవడం తో వాటివలన ఏర్పడిన గుంతలు భయాందోళనలకు గురించే'స్తున్నాయి అని అక్కడి స్థానికులు అంటున్నారు. సాయంత్రం ఏడు దాటితే బైటికి రాలేక ఇబ్బంది పడుతున్నాం అని గడిచిన పది రోజుల నుండి కుండపోతగా కురుస్తున్న వర్షాలకు గుంతలు నీటితో నిండిపోయి ఉన్నాయని అవి ఎక్కడ వున్నాయి అర్థం కాక వాహనాలు నడపడం లేదని అత్యవసర అయితే తప్ప బైటికి వెళ్లడం లేదని అంటున్నారు. రహదారి మార్గం పూర్తిగా బీటలు వారి మరి కొన్ని చోట్ల సి సి రోడ్లకు వేసిన ఇనుప కడ్డీలు బైటికి వచ్చి ప్రమాద భరింతంగా ఉన్నాయని త్వరితగతిన వాటి నిర్మాణం చేపట్టాలని ఏరియా ప్రజలు అంటున్నారు. కోట్ల రూపాయలు మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు అయినప్పటికి వీటి నిర్మాణంలో అలసత్వం ప్రదర్శిస్తున్నరన్నారు. వార్డ్ కౌన్సిలర్ మున్సిపాలిటీ అధికారులకు ఈ విషయం పై అనేకసార్లు దరఖాస్తు చేసారని, అదే విధంగా గతంలో ఉన్న కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరావు, జిల్లా కలెక్టర్ లకు వినతి పత్రం అందించాం అని వినతి పత్రాలు తీసుకోవడం తప్ప నిర్మాణం పనులు జరగడం లేదని వెంటనే రహదారి పనులను అదేవిధంగా యాంగిలర్ మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సేవాలాల్‌సేన మండల అధ్యక్షులుగా బోడ బాలునాయక్



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ రాంబాబు నాయక్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని మండల కమిటీలను నియమించాలన్న వారి పిలుపు మేరకు మండల కేంద్రంలో మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. బుధవారం మండలం కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శిలు లావుడియా వెంకటేష్‌నాయక్, గుగులోతు బద్రునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులుగా బోడ బాలు నాయక్, ఉపాధ్యక్షులుగా బోడ రవినాయక్, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ రాజునాయక్, అధికార ప్రతినిధిగా రమేష్ నాయక్ నియమించి, అనంతరం నియామక పత్రాలను అందచ శారు. త్వరలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటిస్తామన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ హైదరాబాద్, సరూర్ నగర్ లో బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జిల్లా కమిటీ నాయకులు, మండల కమిటీ నాయకులు అలాగే అనుబంధ కమిటీ నాయకులు శ్రేయోభిలాషులు, మేధావులు, విద్యావంతులు, మహిళలు కళాకారులు గురువులు జాతి మనుగడ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమసిద్ధమై అధిక సంఖ్యలో పాల్గొని సేవలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం రాష్ట్ర మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జీవో నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాల్లో అమలు చేయాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి కొనసాగించాలి. నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని, తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సమస్యలపై కొట్లాడే సంఘం సేవాలాల్ సేన అని అన్నారు. గిరిజన సమస్యల పరిష్కార సాధనకై సేవాలాల్‌సేన ఎల్లప్పుడూ వెంట ఉంటదన్నారు. మండల అధ్యక్షులు బోడ బాలునాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ రాంబాబు నాయక్, ఉపాధ్యక్షులు రవిరాథోడ్, జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. బంజారా జాతి ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాటం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజునాయక్, రాజు, రవి, ఫుల్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రంగానికి రమణమూర్తి సేవలు అమోఘం.....

## - ఘనంగా పదవీ విరమణ వేడుకలు...



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) - వైద్య రంగానికి రమణమూర్తి సేవలు అమోఘమని మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారన్నారు. హెల్త్ సూపర్వైజర్‌గా ఉద్యోగం బుధవారం పదవి విరమణ పొందుతున్న రమణమూర్తి వేడుకల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బంజర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్‌గా ప్రజల మన్ననలు పొంది నిరంతరం ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమనే విధంగా సేవలందించడం ఆయనకు ఆయనే చాటాన్నారు. 2020 సంవత్సరం నాడు వచ్చిన కరోనా ప్రళయం, 2022 సంవత్సరంలో ఉప్పెన లాగా వచ్చిన గోదావరి ప్రళయం కాలంలో వయసు సహకరించకపోయిన నిరంతరం ఉద్యోగ ధర్మానికి న్యాయం చేస్తూ ప్రజల ప్రాణాలు కోసం వైద్యం అందించడంలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. పదవి విరమణ పొందుతున్న సందర్భంలో ఎలాంటి మచ్చ లేకుండా విరమణ పొందటం గొప్ప వరమని పేర్కొన్నారు. పదవికాలంలో కష్టసుఖాలు, ఆర్థిక ఇబ్బందులు కుటుంబ సమస్యలు, ఉద్యోగస్తుల మధ్య సమస్యలు ఇలా ఎన్నొచ్చినా ఏటికి భయపడకుండా నిలబడి వైద్య సేవలు అందించడం ఆయనకే సాధ్యమన్నారు. ఎన్నో రోగాలను మాటలతో మందు చేస్తూ ధైర్యాన్ని మనసులో నింపి నయం చేసిన గొప్ప వైద్య సేవకుడు అని కొనియాడారు. అనంతరం చేయూత ట్రస్ట్ వారు, వైద్య సిబ్బంది, జిల్లా వైద్యశాఖ అధికారులు, కుటుంబ సభ్యులు బంధువులు, ఆత్మబంధువులు, స్నేహితులు కలిపి రమణమూర్తి-సరస్వతి దంపతులను పూలమాలవేసి శాలువాలు కప్పి మెమెంటోలు అందించి ఘనంగా సన్మానం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆయన పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా రమణమూర్తి మంచితనాన్ని గుర్తు చేస్తూ మాట్లాడుతూ కన్నీరు పెట్టుకున్నారు. పదవి విరమణ పొందుతున్న రమణమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా బంజరు గ్రామం లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన నాటి నుండి నేటి వరకు వైద్యశాల డాక్టర్లు, వివిధ అధికారులు, ఏఎన్ఎంలు ,సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, చేయూత ట్రస్ట్ వారు అందరి సహాయ సహకారంతో ఉద్యోగం చేస్తూ పదవి విరమణ పొందటం చాలా ఆనందంగా ఉందన్నారు. పదవి విరమణ పొందిన పలువురికి సహాయం అందించడంలో ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా ఆఫీసర్ స్పందన, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, చేయిత ట్రస్టువారు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.